teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 354 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 27 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## మంత్రి కొండా సురేఖను హెచ్చరించిన కేంద్ర ఎన్నికల కమిషన్



సురేఖ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

జాగ్రత్తగా వ్యవహరించాలని ఈసీ స్వీట్ వార్నింగ్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను కేంద్ర ఎన్నికల కమిషన్ హెచ్చరించింది. ఎన్నికల వేళ జాగ్రత్తగా వ్యవహరించాలని

మిగతా 2 లో

# రాష్ట్రంలో సవాళ్లు

## పక్కకు పోతున్న అసలు సమస్యలు

రాజీనామా సవాళ్లతో ఒరిగేదేంటి?

అంశాలపైనే దేశంలో తొలి విడత పోలింగ్

మే 13న తెలంగాణలో లోక్‌సభ ఓటింగ్

వాడివేడిగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

ఆగస్ట్ 15లోగా రైతుల రుణాలు మాఫీ చేయకపోతే రాజీనామా చేస్తావా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆరెస్ నేత హరీశ్‌రావు సవాలు విసిరారు. దీనికి దీటుగా స్పందించిన రేవంత్‌రెడ్డి.. చెప్పినట్టు రుణమాఫీ చేస్తే బీఆరెస్‌ను రద్దు చేసుకుంటారా? అని ప్రతిసవాలు విసిరారు! దీనికి హరీశ్‌రావు.. రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, మళ్లీ ఎన్నికల్లో పోటీచేయబోనని మరో సవాలు విసిరారు. దీనికి ఒక మెలిక పెట్టిన హరీశ్‌రావు.. తాను అమరువీరుల స్థూపం వద్దకు వస్తానని, అక్కడకు రేవంత్ వచ్చి ప్రమాణం చేయాలని షరతు విధించారు.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): మరోవైపు బీఆరెస్ 8 నుంచి 12సీట్లు గెలిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాలు విసిరారు. తానేమీ తక్కువ తినలేదంటూ బండి సంజయ్ ముందుకొచ్చారు. బీఆరెస్ నేత వినోద్‌కుమార్ గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. లోక్‌సభ ఎన్నికల వేళ సమస్యలపై చర్చ జరగాల్సి ఉంటే.. ఈ రాజీనామాల సవాళ్లేంటని

మిగతా 2 లో



## నీ రాజీనామా రెడీగా పెట్టుకో.. హరీష్

రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం

హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం

మోసం చేయాడానికే హరీష్ కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మోసం చేయాలనుకునే ప్రతీ సారి హరీష్ కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అని కౌంటరిచ్చారు. హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెల్లారా.. అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి

మిగతా 2 లో



## రాజీనామా లేఖతో గన్ పార్క్ కు మాజీ మంత్రి హరీష్ రావు

లేఖని స్పీకర్ కి ఇవ్వాలంటూ జర్నలిస్టులని కోరిన హరీష్ రావు

రేవంత్ రెడ్డి కూడా తన సవాల్‌ని స్వీకరించాలని వాఖ్యలు

రేవంత్ రెడ్డి, హరీష్ రావుల మధ్య సవాల్ ప్రతి సవాళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ చేసినట్టే మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా లేఖతో గన్ పార్క్ వద్దకి వచ్చారు. తన రాజీనామా లేఖని స్పీకర్ కి ఇవ్వాలంటూ జర్నలిస్టులని కోరారు. దమ్ముంటే సీఎం రేవంత్ కూడా తన సవాల్ ని స్వీకరించగలన్నారు. ఆయన రావడానికి మొహమాటంగా ఉంటె కనీసం

మిగతా 2 లో

## హరీష్ రావు నాటకాల రాయుడు

ప్రాఫార్మలో రాజీనామా అంటూ వ్యంగాస్త్రం వేసిన కోమటిరెడ్డి

హరీష్ రావు అనాలా.. హౌల రావు అనాలా అంటూ కోమటిరెడ్డి వాఖ్యలు

.. వివరాలు 2లో





## టీఎస్ లాసెట్, పీజీఎల్సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

ఏప్రిల్ 15తో ముగియాల్సి ఉండగా 25 వరకు పొడిగించిన ఓయూ

హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): టీఎస్ లాసెట్, పీజీఎల్సెట్ 2024 దరఖాస్తు గడువును ఉస్మానియా యూనివర్సిటీ మరోసారి పొడిగించింది. వాస్తవానికి ఏప్రిల్ 15తో ముగియాల్సిన గడువును ఏప్రిల్ 25 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే. అయితే దరఖాస్తుకు గడువును మే 4 వరకు పొడిగిస్తూ మరోసారి నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థులు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా మే 4 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. అయితే రూ.500 ఆలస్యరుసుముతో మే 10

మిగతా 2 లో

## టెట్ పరీక్షపై ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రభావం..?



పరీక్షను వాయిదా వేయాల్సిందేనా?

మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్ష

మధ్యలో మే 27న పోలింగ్.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్ష కొనసాగానుంది. మధ్యలో మే 27న పోలింగ్. టీచర్ ఉద్యోగార్థుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)పై ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రభావం పడనున్నదా..? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల షెడ్యూల్ గురువారం విడుదలైంది. మే 27న ఉప ఎన్నిక పోలింగ్ జరగనున్నది. అయితే మే 20 నుంచి జూన్ 3 వరకు

మిగతా 2 లో

## ఫోన్ టాపింగ్ విషయంలో రిటైర్డ్ ఐజిని అదుపులోకి తీసుకుంటాం

హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

రెడ్ కార్నర్ నోటీసు అంశంపై హైదరాబాద్ సీపీ క్లారిటీ



హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నిందితులు సమాజం మొత్తానికి హాని కలిగించేలా ప్రవర్తించారన్నారు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఇప్పటి వరకు ఫోన్ టాపింగ్ కేసులో నలుగురు అరెస్ట్

మిగతా 2 లో

## రాష్ట్రంలో 3 డిగ్రీ కళాశాలలకు అటానమస్ హోదా

న్యాక్-ఏ గ్రేడ్‌ను దక్కించుకోవడంతో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని మూడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అటానమస్ హోదాను కలిపిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళ్తే న్యాక్-ఏ గ్రేడ్‌ను దక్కించుకోవడంతో మూడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు యూజీసీ అటానమస్ హోదాను దక్కించుకున్నాయి. కాగా అటానమస్ హోదాను దక్కించుకున్న

మిగతా 2 లో

## మల్కాజ్ గిరిలో ఈటెల రాజేందర్ గెలుస్తారు

మరోసారి బీఆర్ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డి హాట్ కామెంట్స్

నువ్వే గెలుస్తున్నవ్ అంటూ ఈటల రాజేందర్ ను హత్తుకున్న మల్లారెడ్డి



మల్కాజిగిరి, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. తరచూ నోరు జారి లేదా తనదైన శైలిలో కామెంట్లు చేసి హైలైట్ అయ్యే ఆయన తాజాగా మరోసారి కూడా అలాగే వ్యవహరించారు. ఈసారి పార్టీ లైన్ దాటి

మిగతా 2 లో

## నీ రాజీనామా రెడీగా పెట్టుకో.. హరీష్

మొదటి పేజీ తరువాయి

రాజీనామా లేఖ అంటుండు రాజీనామా లేఖ అలా ఉండదని ఎద్దేవా చేశారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారని అన్నారు. స్పీకర్ ఫార్మాట్ లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదని హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని అన్నారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు, అరికాళ్లలోకి జారినట్టుందని ఎద్దేవా చేశారు. హరీష్ ఇప్పటికీ చెబుతున్నా నీ సవాల్ ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అని కౌంటరిచ్చారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేరుకున్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు సీఎం రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులతో కలిసి హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు.

## రాజీనామా లేఖతో గన్ పార్క్‌కు మాజీ మంత్రి హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

పీఏ తో అయినా తన రాజీనామా లేఖని పంపించాలని సూచించారు. కొద్దీ రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావుల మధ్య సవాల్ ప్రతి సవాళ్ల వార్ నడుస్తున్న విషయం తెలిసిందే. హరీష్ రావు రుణమాఫీ అంశంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. వీటికి చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీష్ రావులకు ఓ ఛాలెంజ్ చేశారు. ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేసే బాధ్యత నాది. అలా చేస్తే నీ మామ బీఆర్ఎస్ పార్టీ ని రద్దు చేస్తాడా.. నువ్వు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా అంటూ హరీష్ రావుకి సవాల్ విసిరారు. దీనిపై హరీష్ రావు కూడా సూటిగానే స్పందించారు. రేవంత్ రెడ్డి సవాల్ స్వీకరిస్తున్నట్టు చెప్పారు. అలాగే రేవంత్ రెడ్డికి ప్రతిసవాల్ చేశారు. మీ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు, రుణమాఫీ ఆగస్టు 15 లోపల అమలు చేస్తే నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా, అలా చేయకుంటే నువ్వు నీ సీఎం పదవికి రాజీనామా చేస్తావా అని ఛాలెంజ్ చేశారు. అంతేకాదు, శుక్రవారం అమరవీరుల స్థూపం వద్ద దీనిపై చర్చించుకుందామని, అక్కడే ప్రమాణం చేద్దామని, నేను రాజీనామా లేఖతో వస్తాను, నువ్వు కూడా రాజీనామా లేఖతో రావాలని డిమాండ్ చేశారు. చెప్పినట్టుగానే శుక్రవారం ఉదయం హరీష్ రావు హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్దకి చేరుకున్నారు. ముందుగా అమ-రవీరుల స్థూపానికి నివాళులర్పించారు. తర్వాత తన రాజీనామా లేఖని జర్నలిస్టులకి చూపించారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే జర్నలిస్టులు, మేధావులు కలిసి తన రాజీనామా లేఖని స్పీకర్ కి ఇస్తారని, రాజీనామా లేఖని వారి చేతుల్లో పెడుతున్నానని అన్నారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి కూడా తన సవాల్ ని స్వీకరించాలన్నారు. తను రావడానికి మొహమాటంగా ఉంటే పీఏతో కానీ, స్టాఫ్ తో కానీ రాజీనామా లేఖని పంపించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 లోగా ఏకకాలంలో రుణమాఫీతో పాటు ఆరు గ్యారెంటీలు (13 హామీలు) అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ఇప్పటికే మోసం చేసింది. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి కాంగ్రెస్ మాట తప్పింది. సోనియమ్మ మాట అంటూ రేవంత్ రెడ్డి ప్రజలకు ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేశారు. రైతుల కోసం నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. రేవంత్ రెడ్డి కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని హరీష్ రావు రేవంత్ రెడ్డికి సూచించారు.

## హరీష్ రావు నాటకాల రాయుడు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్) నువ్వు బీఆర్ఎస్‌లో ఉద్యోగి మాత్రమే, హరీష్ రావు కు మంత్రి కోమటిరెడ్డి వెంటక్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు నాటకాల రాయుడు అన్నారు. పెద్ద జోకర్ గా మారిపోయాడన్నారు. రాజీనామా ప్రొఫార్మలో ఇస్తార అనుకున్నారు ప్రజలు అంటూ వ్యంగాస్త్రం వేశారు. రాజీనామా లేఖ చూస్తే పెద్ద జోకర్ అని ప్రూవ్ అయిపోయిందన్నారు. హరీష్ రావు అనాలా హౌల రావు అనాలా? అని కీలక వ్యాఖ్యలు చేశారు. అమాయకుల చంపిన వ్యక్తి హరీష్ రావు అన్నారు. ఆగస్టు 15 లోపు రుణాలు మాఫీ చేస్తాం అని సీఎం చెప్పారన్నారు. మీరు చేసిన పాపాలుతో 26 లక్షల కోట్లు వడ్డీ కట్టాల్సి వస్తుందన్నారు. హరీష్ పార్టీ అధ్యక్షుడివా? కేసీఆర్, కవిత, సంతోష్ లదే నడిచిందన్నారు. యజమాని దగ్గర ఉద్యోగి మాత్రమే జూన్ 4 నుండి బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందన్నారు. నాటకాలు ఆడటానికి రాజీనామా లేఖ అన్నారు. మళ్ళీ జోకర్ వేషాలు మొదలు పెట్టాడు హరీష్ రావు అని మండిపడ్డారు. అగ్గి పెట్టె దొరకని వాడు ఇప్పుడు రాజీనామా కూడా చేయరాదన్నారు. పబ్లిక్ ఎప్పుడు ఫూల్ కారని తెలిపారు. నీ పార్టీ కుటుంబం మోసాల పార్టీ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌలేష్ రావుగా పిలిస్తాం మేము ఇప్పటి నుండి అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మినిస్టర్ గా దద్దమ్మవి మీ మామా దొంగ దీక్ష చేసిండు నువ్వు దొంగ రాజీనామ చేసినావని మండిపడ్డారు. కేసీఆర్ కి గులాం గిరి చేయడమే నీకు ఇంతకు మించి ఏం ఉండదన్నారు. రుణమాఫీ అంటే అందరికి పూర్తి స్థాయిలో చేస్తామన్నారు. సోనియాగాంధీ చేశారు పెద్ద మొత్తము లో మాఫీ, పిరికి పందా నువ్వు ఎమ్మెల్యే పదవి వదులుకోవడానికి భయపడుతున్నావన్నారు. నేను మంత్రి పదవీ వదిలేశా దళిత సీఎం అన్నాడని గుర్తు చేశారు. చేయకుంటే నా మెడ మీద తలకాయ ఉండదు అన్నాడని పేర్కొన్నారు. మొదటి సారి చేయలేదు, రెండో సారి చేయలేదు, మార్చి 1 న జీరో బిల్లు వచ్చిందా లేదా.. 500 సిలిండర్ వచ్చిందా లేదా.. ఐదు నెలల్లో పిచ్చి పట్టింది బీఆర్ఎస్ వాళ్లకు కట్టె పట్టుకుని ఇప్పుడు బయలు దేరాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామన్ సెన్స్ లేకుండా హౌలేష్ డ్రామాలు చేస్తున్నాడన్నారు. నోరా మోరా ఏమైందిరా మీకు అంటూ నిప్పులు చెరిగారు. ఇంద్రభవనం నుండి బయటకు రాగానే మెంటల్ ఎక్కిందన్నారు. బిడ్డ జైల్లో ఉంది కాబట్టి మైండ్ సెట్ తేడా వచ్చిందన్నారు. బస్సులు వెళ్లి చూసి రాక ముందే కూలిపోయింది కాళేశ్వరం 8 నుండి 12 ఎంపీ సీట్లు వస్థాయి అన్నాడు కేసీఆర్ ఈబీఎం మిషన్ల రిగ్గింగ్ చేద్దాం అనుకున్నాడా కేసీఆర్ అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది బినామీ కంపెనీతో 270 కోట్లు తిన్నారని గుర్తు చేశారు. ఇంటర్ కం సిస్టం కి 50 కోట్లు ఐపోతాది, కానీ 220 కోట్లు దోచుకున్నాడు కేటీఆర్ అంటూ మండిపడ్డారు. ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేయక పోతే దేనికైనా సిద్ధం అన్నారు. రాజీనామాలు చిన్న విషయం రైతులకు మాట ఇస్తున్నాం పంట రుణమాఫీ చేస్తాం అన్నారు. రాజీనామా ప్రొఫార్మ సింగిల్ లైన్ లో ఉంటది. సింగిల్ లైన్ ఎలా రాయాలో కోమటిరెడ్డి చదివి వినిపించారు. ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన హరీష్ కి తెలియదా అన్నారు. సినిమా స్టోరీ రాసినట్టు రెండు పేజీల లేఖ రాశారు హరీష్ అంటూ మండిపడ్డారు.

## టెట్ పరీక్షపై ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రభావం..?

మొదటి పేజీ తరువాయి

టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహిస్తామని ఇప్పటికే విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. పోలింగ్ రోజు ఆయా జిల్లాల్లో సాధారణ సెలవుగా ప్రకటిస్తారు. టెట్ పరీక్షకు హాజరయ్యేవారంతా పట్టభద్రులే కానుండటంతో వీరంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలోనే టెట్ పరీక్షల నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ అధికారులు తర్జన భర్జనలు పడుతున్నారు. ఇప్పటి వరకు ఏ తేదీన ఏ పేపర్‌కు పరీక్ష నిర్వహిస్తారో వెల్లడించలేదు. ఎన్నికల షెడ్యూల్ దృష్ట్యా పేపర్ల వారీగా పరీక్షలు నిర్వహించే తేదీలతో కూడిన షెడ్యూల్‌ను విడుదల చేయాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు.

## మంత్రి కొండా సురేఖను హెచ్చరించిన కేంద్ర ఎన్నికల కమిషన్

మొదటి పేజీ తరువాయి

ఈసీ వార్నింగ్ ఇచ్చింది. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 1వ తేదీన వరంగల్‌లో మాట్లాడిన కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. దీంతో సురేఖ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. బీఆర్ఎస్ కంప్లైంట్ మేరకు సురేఖ వ్యాఖ్యలను పరిశీలించిన ఈసీ తాజాగా ఆమెకు నోటీసులు జారీ చేసింది. కేటీఆర్‌పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం తప్పుబట్టింది. ప్రత్యర్థులపై ఆరోపణలు చేసేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించింది. స్టార్ క్యాంపెయినర్‌గా, మంత్రిగా ఉన్న నేపథ్యంలో మరింత బాధ్యతగా ఉండాలని ఈసీ స్వీట్ వార్నింగ్ ఇచ్చింది.

## రాష్ట్రంలో 3 డిగ్రీ కళాశాలలకు అటానమస్ హోదా

మొదటి పేజీ తరువాయి

కళాశాలల్లో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఇక గత ఏడాది తెలంగాణ రాష్ట్రంలోని 11 డిగ్రీ కాలేజీలు అటానమస్ హోదాను కైవసం చేసుకున్నాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలోని మరో మూడు కళాశాలలకు అటానమస్ హోదా రావడంతో రాష్ట్రంలోని మొత్తం అటానమస్ కళాశాలల సంఖ్య 14కు చేరింది. అటానమస్ హోదా విషయంలో యూజీసీ ఇటీవల పలు మార్పులు చేసింది. ఇక ప్రస్తుతం దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు సందడి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో వర్సిటీలతో సంబంధం లేకుండా నేరుగా యూజీసీకి దరఖాస్తు చేసేలా పోర్టల్‌ను మోదీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. యూజీసీకి దరఖాస్తు చేసేలా పోర్టల్ ప్రకారం కళాశాల స్థాపించి పది సంవత్సరాలై ఉండి.. న్యాక్-ఏ గ్రేడ్ పొందినట్లైతే ఆ కళాశాలకు అటానమస్ హోదాను కేంద్రం కల్పిస్తోంది. అలానే న్యాక్-ఏ గ్రేడ్ లేని కాలేజీల్లో కనీసం మూడు బ్రాంచ్‌లకు ఎన్‌బీఏ అక్రిడిటేషన్ ఉన్నా ఈ హోదా ఇస్తారు.

# రాష్ట్రంలో సవాళ్లు

మొదటి పేజీ తరువాయి

జనం విస్తుబోతున్నారు.

సమస్యల ఆధారంగానే తొలి విడత పోలింగ్

ఈ నెల 19న దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. పోలింగ్ సరళిని గమనిస్తే ప్రజలు సమస్యల ఆధారంగానే తమ తీర్పును ఇవ్వబోతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. తెలంగాణలో మే 13న 17 లోక్‌సభ స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగనున్నది. పోలింగ్‌కు ఇంకా 18 రోజుల సమయం మాత్రమే ఉన్నది. నిజంగా ప్రజలు ఏం కోరుతున్నారు? రైతాంగం ఏమి ఆశిస్తున్నది? నిరుద్యోగులు దేని కోసం ఎదురుచూస్తున్నారు? పెరిగిన నిత్యావసర వస్తువుల ధర పెరుగుదలతో ఆ భారాన్ని మోయలేక పేద, మధ్య తరగతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి రాయితీలు ఆశిస్తున్నది? అన్నది చర్చకు పెడితే బాగుంటుంది. ప్రజల ఆశిస్తున్న విధంగా తమకు అవకాశం ఇస్తే వాటిని నెరవేర్చడానికి కృషి చేస్తామని చెప్తే మంచిగా ఉంటంది. అంతేగానీ ఐదేళ్ల కాలానికి ప్రజలు ఎన్నుకున్న



ప్రజాప్రతినిధులు ఇట్లా చీటికిమాటికి రాజీనామా చేస్తామని సవాళ్లు విసురుకోవడం సరిగా లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజీనామా అన్నది అంతిమ అస్త్రంగా ఉండాలి. అంతేగాని ప్రతీ అంశాన్ని రాజీనామాతో ముడిపెట్టి మాట్లాడటం అంటే సమస్యలను పక్కదోవ పట్టించడం లేదా పారిపోవడంగానే భావించాల్సి ఉంటుందని స్పష్టంచేస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్నది లోక్‌సభ ఎన్నికలు. కేంద్రంలో ఏ కూటమి అధికారంలోకి రావాలనుకుంటున్నారో ప్రజలు ఇవ్వబోయే తీర్పు. రేపు కేంద్రంలో ఏ కూటమి అధికారంలోకి వచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాఖ్య స్ఫూర్తితో కలిసి పనిచేస్తే ప్రజా సమస్యలు అనేకం పరిష్కారానికి నోచుకుంటాయి. ఇప్పుడు రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. అందులో కాంగ్రెస్, బీజేపీలకే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నది. కాబట్టి ఈ రెండుపార్టీల ప్రజాప్రతినిధులు అధికారంలోకి ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్లమెంటులో ప్రజల పక్షాన తమ గొంతును వినిపించాలి.

బీఆర్ఎస్ చెబుతున్నట్టు కేంద్రంలో ఈసారి ఏ పార్టీకి మెజారిటీ రాకపోతే ప్రాంతీయ పార్టీల మద్దతే కీలకం అవుతుందని భావిస్తే వాళ్లకూ రాష్ట్ర ప్రయోజనాలు, హక్కుల సాధన కోసం పనిచేసే అవకాశం ఉంటుంది. ఇట్లా అన్ని పార్టీలకు ప్రజల పక్షాన మాట్లాడడానికి, పోరాడటానికి, వాళ్ల సమస్యలు పరిష్కరించడానికి చట్టసభలు వేదిక కావాలి. అంతేగానీ అసలు విషయాలు వదిలిపెట్టి రాజీనామాల చుట్టే రాజకీయాలు నడుపటం, దానిపైనే ప్రధాన పార్టీల్లోని కీలక నేతలు సవాళ్లు విసురుకోవడం వల్ల ప్రజలకు ఒనగూరే ప్రయోజనాలు ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

## టీఎస్ లాసెట్, పీజీఎల్సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి

వరకు, రూ.1000 ఆలస్యరుసుముతో మే 15 వరకు, రూ.2000 ఆలస్యరుసుముతో మే 20 వరకు, రూ.4000 ఆలస్యరుసుముతో మే 25 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎడిట్ చేసుకునేందుకు మే 20 నుంచి 25 వరకు అవకాశం కల్పించారు. అభ్యర్థులు మే 30 నుంచి హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజుగా ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.900, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు రూ.600 చెల్లించాలి. ఇక పీజీఎల్సెట్ కోసం ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.1100బీ ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు రూ.900గా చెల్లించాల్సి ఉంటుంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జూన్ 3న ఉదయం10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు లాసెట్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పీజీఎల్సెట్ ప్రవేశ పరీక్షను ఆన్లైన్లో నిర్వహించనున్నారు. జూన్ 6న ప్రాథమిక ఆన్సర్ కీని విడుదల చేసి జూన్ 7న సాయంత్రం వరకు ఆన్సర్ కీపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఆ తర్వాత తుది ఆన్సర్కీతోపాటు ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఏడాది ఉస్మానియా యూనివర్సిటీ లాసెట్ పరీక్షల బాధ్యతలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

**విద్య వివరాలు**

ది తెలంగాణ లాసెట్, పీజీఎల్సెట్ - 2024 కోర్సుల వివరాలు.

1) మూడేళ్ల ఎల్ఎల్బీ కోర్సు
ఎల్ఎల్బీ
ఎల్ఎల్బీ (ఆనర్స్)
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలి. ఇంటర్ సెకండియర్ చదువుతున్నవారు కూడా దరఖాస్తుకు అర్హులు. ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ-ఎస్టీలకు 40 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. ఎలాంటి వయోపరిమితి లేదు.

2) ఐదేళ్ల ఎల్ఎల్బీ కోర్సు
బీఏ ఎల్ఎల్బీ.
బీకామ్ ఎల్ఎల్బీ
బీబీఏ ఎల్ఎల్బీ
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలి. ఇంటర్ సెకండియర్ చదువుతున్నవారు కూడా దరఖాస్తుకు అర్హులు. ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ-ఎస్టీలకు 40 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. ఎలాంటి వయోపరిమితి లేదు.

3) రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సు
అర్హత: ఎల్ఎల్బీ/బీఎల్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. లా డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎలాంటి వయోపరిమితి లేదు.

దరఖాస్తు విధానం: ఆన్లైన్ ద్వారా.
ఎంపిక విధానం:
లాసెట్, పీజీఎల్ సెట్ ర్యాంకు ఆధారంగా.

**దరఖాస్తు ఫీజు:**

- లాసెట్ దరఖాస్తుకు రూ.900 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.600 చెల్లిస్తే సరిపోతుంది.
- పీజీఎల్సెట్ దరఖాస్తు రూ.1100 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.900 చెల్లిస్తే సరిపోతుంది.

**పరీక్ష అర్హత మార్కులు:**

- లాసెట్ పరీక్షలో కనీస అర్హత మార్కులను 35 శాతంగా నిర్ణయించారు. అంటే 120 మార్కులకుగాను 42 మార్కులు తప్పనిసరిగా వచ్చి ఉండాలి. ఎస్సీ, ఎస్సీ అభ్యర్థులకు ఎలాంటి అర్హతమార్కులు లేవు.
- పీజీఎల్సెట్ పరీక్షలో కనీస అర్హత మార్కులను 25 శాతంగా నిర్ణయించారు. అంటే 120 మార్కులకుగాను 30 మార్కులు తప్పనిసరిగా వచ్చి ఉండాలి. ఎస్సీ, ఎస్సీ అభ్యర్థులకు ఎలాంటి అర్హతమార్కులు లేవు.

**ముఖ్యమైన తేదీలు**

- టీఎస్ లాసెట్/పీజీఎల్సెట్ నోటిఫికేషన్: 29.02.2024.
- ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 01.03.2024.
- ఆన్లైన్ దరఖాస్తుకు చివరితేది: 04.05.2024.
- రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 10.05.2024.
- రూ.1,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 15.05.2024.
- రూ.2,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 20.05.2024.
- రూ.4,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 25.05.2024.
- దరఖాస్తుల సవరణకు అవకాశం: 20.05.2024 నుంచి 25.05.2024 వరకు.
- హాల్టికెట్ డౌన్లోడ్: 30.05.2024.
- లాసెట్, పీజీఎల్సెట్ పరీక్ష తేది: 03.06.2024.
- ప్రాథమిక కీ విడుదల: 06.06.2024.
- ప్రాథమిక ఆన్సర్ కీ అభ్యంతరాల గడువు: 07.06.2024.
- తుది కీ, ఫలితాల వెల్లడి: ప్రకటించాల్సి ఉంది.

**పరీక్ష కేంద్రాలు:**

హైద్రాబాద్, నల్లగొండ, కోదాడ, ఖమ్మం, కరీంనగర్, సిద్ధిపేట, భద్రాద్రి కొత్తగూడెం, సత్తుపల్లి, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, నర్సంపేట, మహబూబ్నగర్, సంగారెడ్డి,

## మల్కాజ్ గిరిలో ఈటెల రాజేందర్ గెలుస్తారు

మొదటి పేజీ తరువాయి

వ్యవహరించినట్లుగా తెలుస్తోంది. మల్కాజ్ గిరిలో బీజేపీ అభ్యర్థి గెలుస్తారంటూ వ్యాఖ్యలు చేశారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున అభ్యర్థిగా ఈటల రాజెందర్ ఉన్న సంగతి తెలిసిందే. ఈసారి మల్కాజ్ గిరిలో ఈటల రాజేందర్ గెలుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో జరిగిన ఒక ఫంక్షన్ లో ఈ ఆసక్తికర పరిణామం జరిగింది. అదే ఫంక్షన్ కు మల్కాజ్ గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కూడా హాజరయ్యారు. అలా ఆ ఫంక్షన్ లో మల్లారెడ్డి, ఈటల రాజేందర్ కలుసుకున్నారు. ఆప్యాయంగా ఒకరితో మరొకరు ఫోటో దిగారు. అడిగి మరీ ఈటలతో ఫోటో దిగారు. మల్లారెడ్డి మల్కాజ్ గిరిలో ఈసారి నువ్వే గెలుస్తున్నవ్ అన్నా అంటూ మాట్లాడారు. మల్కాజిగిరిలో ఇంకెవరు గెలుస్తారు. నువ్వే గెలుస్తున్నవ్ అంటూ ఈటల రాజేందర్ ను గట్టిగా హత్తుకున్నారు. ఈ పరిణామం బీఆర్ఎస్ వర్గాలను షాక్ కు గురి చేసినట్లు అయింది. ఓవైపు పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు కోసం బీఆర్ఎస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఉంది. స్వయంగా కేసీఆర్ రంగంలోకి దిగి రోడ్ షోల ద్వారా జనాల్లోకి వెళున్నారు. బీఆర్ఎస్ అత్యధిక ఓట్లు సాధించుకోవడం కోసం కష్టపడుతుంటే ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈటల రాజేందర్ తో ఇలా వ్యవహరించడం చర్చనీయాంశం అవుతోంది. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలోనే మల్లారెడ్డి, ఆయన అల్లుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మల్కాజ్ గిరిలో మొతం ఏడు సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంది. అలాంటి చోట బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుస్తారని స్వయంగా మల్లారెడ్డి బహిరంగంగా ప్రకటించడం చర్చనీయాంశమైంది.

## రైళ్లలో జనరల్ టికెట్ ప్రయాణికులకు శుభవార్త

*జనరల్ టికెట్ బుక్ చేసుకోనుటకు అందుబాటులోకి యాప్*

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): స్టేషన్‌లో క్యూలో నిలబడి టికెట్ తీసుకుంటున్న ప్రయాణికులకు రైల్వేశాఖ శుభవార్త చెప్పింది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఆ శాఖకు చెందిన యాప్‌లను కొత్త ఫీచర్లతో అప్‌డేట్ చేస్తున్నారు. రైల్వేశాఖ గతంలోనే తీసుకొచ్చిన యూటీఎస్ (అన్‌రిజర్వ్డ్ టికెటింగ్ సిస్టమ్) యాప్‌లో తాజాగా మార్పులు చేసింది. రైలు ప్రయాణం చేయాలనుకున్నపుడు జనరల్ టికెట్ దొరకడం చాలా కష్టం. టికెట్‌కోసం క్యూలో నిలుచున్నా కొన్నిసార్లు ప్లాట్‌ఫామ్‌పై ఉన్న రైలు వెళ్లిపోయిన సంఘటనలు ఎదురవుతూ ఉంటాయి. అలాఅని ట్రెయిన్ వెళుతుంటే టికెట్ లేకుండా ఎక్కలేం. ప్రధానంగా సెలవులు, పండగలప్పుడు జనరల్ టికెట్ కోసం పెద్ద యుద్ధమే చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. ఈ సమస్యకు పరిష్కారంగా రైలుశాఖ యూటీఎస్ (అన్‌రిజర్వ్డ్ టికెటింగ్ సిస్టమ్) యాప్‌ను గతంలోనే అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రయాణికులు క్యూలో నిలుచోకుండా ఈ యాప్ ద్వారా జనరల్ టికెట్ బుక్ చేసుకోవచ్చు. అయితే స్టేషన్‌కు రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పుడు మాత్రమే ఈ అవకాశం ఉండేది. దీంతో ప్రయాణికులకు పలు ఇబ్బందులు ఎదు-రవుతున్నట్లు రైల్వేశాఖ గుర్తించింది. తాజాగా రైలు ప్లాట్‌ఫామ్‌కు ఎంత దూరంలో ఉన్నా టికెట్ పొందేలా యాప్‌ను అప్‌డేట్ చేశారు. దాంతో ఇంట్లో ఉండగానే కంగారుపడకుండా జనరల్ టికెట్ బుక్ చేసుకుని రైలు వచ్చే సమయానికి స్టేషన్‌కు వస్తే సరిపోతుంది. అయితే ఒక్కటి మాత్రం గుర్తుంచుకోవాలి. సరిగ్గా రైలు ప్లాట్‌ఫామ్‌పైకి రాబోతుందనే సమయానికి అంటే ప్లాట్‌పామ్‌కు 50 మీటర్లు దూరంలో ఉన్నపుడు మాత్రం ఈ యాప్ పనిచేయదని గమనించాలి.

## ఫోన్ టాపింగ్ విషయంలో రిటైర్డ్ ఐజిని అదుపులోకి తీసుకుంటాం

మొదటి పేజీ తరువాయి

అయ్యారు. ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధా కిషన్ రావులను ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణకు వచ్చిన వీరు ఎలాంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అన్ని ఆధారాలు సేకరించిన తర్వాతే వీరిని అరెస్టు చేసినట్టు స్పష్టం చేశారు. త్వరలో రిటైర్డ్ ఐజిని అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐజి ప్రస్తుతం హైదరాబాదులో లేరని, ఆయన ఎక్కడున్నా సరే త్వరలో రప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రిటైర్డ్ ఐజిపై ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే ఆ ప్రక్రియ సైతం జరుగుతుందని చెప్పారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం అన్ని కేసుల లాగా కాదని అన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవహారంపై అరడజన్ ప్రెస్ నోట్లు ఇచ్చామని, ప్రస్తుతం ఈ కేసు గురించి లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని నిందితులు ఎవరైనా సరే తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. రెడ్ కార్నర్ నోటీసు అంశంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన తెలిపారు. కొంతమంది ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీస్ ఇచ్చారని ప్రచారం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. అలా ప్రచారం చేస్తే నిందితులు అలర్ట్ అయ్యి రెమెడీస్ ను కనుగొనే అవకాశం ఉందని శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సరైన సమయంలో ప్రెస్ మీట్ పెట్టి అన్ని వివరాలు వెల్లడిస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు అరెస్టు అయ్యారు. ప్రస్తుతం నాంపల్లి కోర్టులో ఈ నలుగురు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. వీరిపై సైబర్ టెర్రరిజం సెక్షన్లు సైతం పోలీసులు నమోదు చేశారు. దీనిపై నాంపల్లి కోర్టులో ఇప్పటికే మెమో దాఖాలు చేశారు. ఐటీ ఆక్ట్ సెక్షన్ 66 (%ట%) ను నలుగురు నిందితులకు అటాచ్ చేశారు. ఈ సెక్షన్ కనుక రుజువైతే జీవిత ఖైదీగా శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.

## ప్రజాశాంతి పార్టీలో ఎలాంటి సభ్యత్వం తీసుకోలేదు

**ఇండిపెండెంట్ అభ్యర్థిగానే నామినేషన్ దాఖలు**

**సినీనటుడు బాబూమోహన్ షాకింగ్ కామెంట్స్**

**బీజేపీ నుంచి బయటకు వచ్చాక కేఏ పాల్ కాఫీకి రమ్మంటే వెళ్లా**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి, సినీనటుడు బాబూమోహన్ వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేశారు. మధ్యాహ్నం వరంగల్ రిటర్నింగ్ అధికారి ఆఫీసుకు చేరుకున్న ఆయన నడుము నొప్పితో ఇబ్బంది పడగా స్టాఫ్ వీల్‌ఛైర్ ఏర్పాటు చేసి లోనికి పంపారు. రిటర్నింగ్ ఆఫీసర్ ప్రావీణ్యకు నామినేషన్ పత్రాలు అందజేశారు బాబుమోహన్. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. కేఏ పాల్ ప్రజాశాంతి పార్టీ నుంచి నామినేషన్ వేస్తారనే ప్రచారం జరిగిందని మీడియా మిత్రులు ప్రశ్నించగా బీజేపీ నుంచి బయటకు వచ్చాక కేఏ పాల్ కాఫీకి రమ్మంటే వెళ్లానని, అక్కడ పాల్ తనకు కండువా కప్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇచ్చారని వెల్లడించారు. తాను ఎలాంటి పార్టీ సభ్యత్వం తీసుకోలేదని, అదే రోజు ఆ పార్టీకి గుడ్ బై చెప్పానట్లు వివరించారు. వరంగల్‌లో కొందరు ఫాలోవర్స్ కోరిక మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశానట్లు తెలిపారు. కాగా, గత తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బాబూ మోహన్ బీజేపీ తరపున ఆందోల్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో ఆయన పరాజయం పాలయ్యారు. అనంతరం వరంగల్ స్థానం నుంచి బీజేపీ టికెట్ ఆశించినా హైకమాండ్ అందుకు నిరాకరించింది. దీంతో బీజేపీపై తీవ్ర విమర్శలు చేసి.. ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ తర్వాత ప్రజాశాంతి పార్టీ నుంచే బరిలో ఉంటారని అందరూ భావించారు. అయితే ఏం జరిగిందో తెలియదు కానీ.. నామినేషన్ల చివరి రోజు ఆయన వరంగల్ స్థానం నుంచి ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఇంత దారుణమైన మాటలా!

ఒక ప్రధానమంత్రి ఇంత దారుణంగా, ఇంత హీనంగా మాట్లాడగలరని ఊహించడం కూడా కష్టంగా ఉంది. ఆయన, భారత దేశం మొత్తం ప్రపంచ ప్రజాస్వామ్యాలకే మాతృక అని చాటి చెప్పారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమని పదే పదే సగర్వంగా ప్రకటిస్తుంటారు. ఈ మాటలు విని భారతీయులు ఎంతో ఆనందించి ఉంటారు కూడా. అటువంటి ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 21న ఒక ఎన్నికల ప్రచార సభలో చేసిన వ్యాఖ్యలను విని భారత దేశమే కాదు, ప్రపంచమే దిగ్భ్రాంతికి గురైంది. తన ప్రసంగం తర్వాత నలుమూలల నుంచి వస్తున్న స్పందనలను గమనించినపుడు, మోడీ మరీ ఇంతగా పతనం కావడం నాగరికులను తలదించుకునేట్లు చేస్తున్నది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలపై వార్తలు, వ్యాఖ్యానాలు, ఫోటోలు భారతీయ పత్రికలు, ఛానళ్ళలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కొన్ని రోజులుగా విరివిగా వెలువడుతున్నాయి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంలోని కోట్లాది ఓటర్ల సంఖ్య, మూలమూలలకూ పాకిన విస్తృతమైన పోలింగ్ ఏర్పాట్లు, రోజంతా సాగే ప్రచారాల హోరు యావత్ ప్రపంచపు దృష్టిని ఆకర్షిస్తున్నది. అది ఏ స్థాయిలో ఉన్నదో, ప్రపంచాన్ని ఎంత అబ్బురపరుస్తున్నదో, భారత ప్రజాస్వామ్యం ఎన్ని ప్రశంసలను పొందుతున్నదో అంతర్జాతీయ మీడియాను గమనిస్తున్న వారికి గాని తెలియని విషయం. ఇది దేశ ప్రజాస్వామ్య పరిస్థితి కాగా, మరొక వైపున నరేంద్ర మోడీకి గాని, ఆయన పార్టీ బిజెపికి గాని, వారి మాతృ సంస్థ అయిన సంఘ్ పరివార్‌కు గాని, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే వారిగా అంత మంచి పేరేమీ లేకపోవడం గమనార్హమైన విచిత్ర స్థితి. ఈ స్థితి కేవలం ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించినది కాదు. నాయకులకు, సంస్థలకు వాజ్‌పేయ్, అద్వానీల కాలంలో అంతటా ఎంతటి ప్రతిష్ఠ ఉండేదో, మోడీ కాలం నుంచి అంతగా పతనమవుతూ వస్తున్నది. అందుకు ఆరంభం ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగింది. అందుకే తనపై అమెరికా అసాధారణమైన రీతిలో ప్రవేశ నిషేధాన్ని విధించింది. ఇదే పరిస్థితులు ఆయన ప్రధాని అయిన తర్వాత సైతం కొనసాగటం వల్లనే, ప్రపంచ దేశాల ప్రజాస్వామ్య సూచీలో ఇండియా స్థానం 105కు పతనమైంది. మన ఆర్థిక వ్యవస్థ అయిదవ అతి పెద్దదని, త్వరలో మూడవ స్థానానికి చేరుతుందని (అదెంత నిజమో గాని)ప్రకటించే మోడీ ప్రభుత్వం, మానవాభివృద్ధి సూచీలో, ఆకలి సూచీలో, పత్రికా స్వేచ్ఛ సూచీలో, ప్రజాస్వామ్య సూచీలో ఎక్కడున్నామో మాత్రం ఒక్కటంటే ఒక్క సారైనా పొరపాటుగానైనా మాట్లాడదు. మీడియాలో గాని, మేధావుల నుంచి గాని ఎన్ని విమర్శలు వెలువడినా స్పందించదు. ఇటువంటి నేపథ్యాలలో, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు ఇంత సంరంభంగా సాగుతున్నపుడు, మోడీకి గల ప్రజాస్వామిక ప్రతిష్ఠ గొప్పగా ఏమీ లేని స్థితిలో, ఆయన 21వ తేదీన రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలు మొత్తం దేశాన్ని, ప్రపంచాన్ని కూడా ఉలికిపడేట్లు చేశాయి. పైన అనుకున్నట్లు ఆయనకు ఈ విషయాలలో మంచి పేరు ఎప్పుడూ లేదు. అయినప్పటికీ కొన్ని పతనాలు మరింత ఉలికిపడేట్లు చేస్తాయి. నిజానికి గతంలోనూ ఆయన ఒక సభలో "వారిని (ముస్లింలను), వారు ధరించే దుస్తులతో కూడా గుర్తించగలరు మీరు" అని, అందరినీ ఆశ్చర్యపరిచారు. విమర్శలకు గురయ్యారు. కాని ఆయన అందుకు జంకే నాయకుడు గాని, ఆత్మవిమర్శతో సవరించుకునే మనిషి గాని ఎంత మాత్రం కాదు. పైగా, ఎత్తి చూపిన వారిపైనే తను, తన వారు ఎదురు దాడులు సాగిస్తారు. ఇంతకూ ప్రధాని మోడీ రాజస్థాన్ ప్రచార సభలో అన్నదేమిటి? "వారు (అనగా కాంగ్రెస్) లోగడ అధికారంలో ఉన్నప్పుడు, దేశ సంపదలపై మొదటి హక్కు ముస్లింలదని అన్నారు. దాని అర్థం ఈ సంపదలన్నీ పోగు చేసి ఎవరికి పంచుతారు? ఎవరికి చాలా మంది పిల్లలున్నారో వారికి పంచుతారు. దేశంలోకి చొరబడి వచ్చిన వారికి పంచుతారు. అంటే, మీరు కష్టపడి సంపాదించింది అట్లా చొరబాటుదారులకు పంచుతారా? ఇది మీరు ఒప్పుకుంటారా? వారు లోగడ అధికారంలో ఉన్నప్పుడు, దేశ సంపదలపై మొదటి హక్కు ముస్లింలదన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో, మీ తల్లులు, అక్కా చెల్లెళ్ల బంగారం లెక్కలు తీసి, అది జప్తు చేసి, అదంతా పంచుతామని చెప్పింది. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఉన్నప్పుడు, సంపదలపై మొదటి హక్కు ముస్లింలదని ప్రకటించింది. అనగా ఈ బంగారమంతా వారికి పంచుతారు. ఈ అర్బన్ నక్సలైట్ల ఆలోచనలు నా తల్లులు, అక్కా చెల్లెళ్ల మంగళ సూత్రాలను కూడా వదలిపెట్టవన్న మాట'.

మనం కాంగ్రెస్ అభిమానులమా కాదా అన్నది కాదు ప్రశ్న. మన్మోహన్ ప్రభుత్వం ఉన్నప్పుడు గాని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో గాని ఇటువంటి మాటలు ఉన్నాయా అనేది ప్రశ్న. లేవని స్వయంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయటమే కాదు, ఆ పార్టీని వ్యతిరేకించే స్వతంత్ర పరిశోధకులు కూడా ఆ మాటే అన్నారు. అట్లా కాదంటే ప్రధాన మంత్రి కార్యాలయం గాని, బిజెపి గాని మోడీ ఆరోపణలకు ఆధారాలను చూపాలి. ఆయన చేసినవి సాధారణ విమర్శలు కావు. ప్రజాస్వామ్యంపై, సమాజంపై, సామాజిక వర్గాలపై, శాంతి భద్రతలపై ప్రభావం చూపగల తీవ్రమైన ఆరోపణలు. ఎన్నికలలో ఓటింగ్‌ను కూడా ప్రభావితం చేయగలవని వేరే చెప్పనక్కర లేదు. మోడీ ఉద్దేశమే అదని కూడా కనిపిస్తున్నదే. కాని, దీనంతటి మధ్య ప్రజాస్వామ్యం, ప్రపంచంలో కెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్యం, ప్రపంచ ప్రజాస్వామ్యాలకే మాతృక పరిస్థితి ఏమవుతున్నట్లు?

మోడీ తన వ్యాఖ్యలు చేసి రోజులు గడిచిపోతున్నాయి. అందుకు ఆధారాలేమిటనే ప్రశ్నలు దేశ విదేశాల నుంచి వినిపిస్తున్నాయి. కాని అటు నుంచి ఎటువంటి స్పందనలు లేవు. అంతేకాదు. ఆ వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని, కనుక చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్ళాయి. కాంగ్రెస్ నుంచి మాత్రమే కాదు, ఆ పార్టీతో సంబంధం లేని ఇతరుల నుంచి కూడా. కాని 23 వ తేదీన ఈ వ్యాసం రాసే సమయానికి కూడా ఎన్నికల సంఘం నుంచి ఉలుకు పలుకు లేదు. ఇతర పార్టీల నుంచి, వ్యక్తుల నుంచి చీమ చిటుక్కుమన్నా ఎంతో ఉత్సాహంగా నోటీసులిచ్చి ఎన్నికల నియమావళిని పరిరక్షించజూసే ఆ సంఘం ఎందువల్ల మౌనం వహిస్తుండవచ్చునో ఎవరి అభిప్రాయానికి వారు రావచ్చు. పైగా ఈ విషయమై ఎన్నికల సంఘం అధికారులను మీడియా ప్రతినిధులు మరునాడు సోమవారం ప్రశ్నించగా, 'నో కమెంట్" అంటూ దాట వేయడం గమనార్హం.

# ఎన్నికల ప్రచారంలో మైనర్ బాలలు

**- ఉపయోగించే పార్టీలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**

**- బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్**




పార్టీ జెండాలతో ఉన్న పిల్లల ఫైల్ ఫోటో

భువనగిరి, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మైనర్ బాలలను ఉపయోగించే రాజకీయ పార్టీలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 25 గురువారం సాయంత్రం భువనగిరి జిల్లా కేంద్రంలో, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల ప్రచారం (రోడ్



షో)లో మైనర్ బాలలను ఉపయోగించి ప్రచారం చేయడం చట్ట వ్యతిరేకమని, ఇట్టి విషయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ కు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మైనర్ బాలలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించే రాజకీయ పార్టీల గుర్తింపు ను ఎన్నికల కమిషన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మైనర్ బాలలకు డబ్బుల ఆశచూపి, బహుమతుల ఆశచూపి, బాలలతో ఎన్నికల కరపత్రాలు పంపిణీ చేయించడం, జెండాలు పట్టించి ఊరేగింపు చేయించడం, పలానా గుర్తుకు ఓటు వేయండని ప్రచారం చేయించడం బాలల హక్కుల ఉల్లంఘన కింద భావించి ఆయా పార్టీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాలల హక్కులను కాపాడుటకు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ నాయకులు, అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు.

# భువనగిరి పార్లమెంటు (సిపిఐఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను భారీ మెజారిటీతో గెలిపించండి





రామన్నపేట, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామంలో సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య రామన్నపేట వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ లు మాట్లాడుతూ నిజాయితీతో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి ఎండి జహంగీర్ అని, ప్రస్తుతం పార్లమెంటు భువనగిరి స్థానానికి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర పార్టీల అభ్యర్థులు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప ప్రజాసేవ చేయరని అదే సిపిఎం అభ్యర్థికి ఓటేస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై మరింత ఉద్యమం చేస్తాడని అలాంటి అభ్యర్థికి ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు ఓట్లను కొనుగోలు చేసి ఎన్నికల్లో విజయం సాధించాలని చూస్తున్నారని అలాంటి అవకాశవాద పార్టీల అభ్యర్థులను ఓడించి సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఉపాధి హామీ, వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి జహంగిర్ కు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, తాజా మాజీ వార్డు సభ్యులు నాగటి మహేష్, సిపిఎం నాయకులు నేమనంది లింగయ్య, బోయిని మల్లేష్, ఏబూషి రవి, బల్లెం సత్తయ్య, మానుపాటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా వంశీచంద్ రెడ్డి ని ఆదరించి ఆశీర్వదించండి

**- ఎంపీ గా గెలిపించండి ప్రజా సేవకుడిగా పనిచేస్తాను**

**- వంశీచంద్ రెడ్డి**

**- ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు**

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి**





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): అసెంబ్లీలో ఎన్నికల్లో ఆదరించినట్లే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి కోరారు. వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం, కొత్తకోట మండలం, పామపురం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార శంఖారావన్ని పూరించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, ఎంపీ.అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి దంపతులు పామపూరం గ్రామంలో శ్రీ.అభయాంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకుని ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన నాయకులకు పెద్ద ఎత్తున తరలివచ్చి పామపూర్ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మండలం లో జోరుగా ఎన్నికల ప్రచారం ముమ్మలపల్లి, కనిమెట్ట గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జియంఆర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని తెలిపారు. ఆగస్ట్ 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

పెబ్బేరు, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, చిన్నంబాయి మండలానికి చెందిన రెవిన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు సాగర్ అనారోగ్య కారణంతో శుక్రవారం హైదరాబాద్ ఆస్పత్రిలో అకస్మాత్తుగా మృతి చెందగా ఆర్ఐ రాములు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన అంజనేయులు సాగర్ కుటుంబాన్ని సందర్శించి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త తండాలో గుడి ప్రారంభోత్సవానికి విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): డిండి (గుండ్లపల్లి) మండలంలోని తవుక్లపూర్ కొత్త తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి మరియు విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఎమ్మెల్యే ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఆ తల్లి దివ్వెనలు ఎల్లప్పుడు దేవరకొండ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బిక్కు నాయక్ నల్లవెల్లి అల్వాల్ రెడ్డి, తండా నాయకులు జటావత్ గణపతి కొర్ర రవీందర్, కొర్ర చంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులతో బీజేపీ ప్రచారం



ఆత్మకూరు, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, పిన్నచర్లలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కమలం గుర్తుకు ఓటేసి మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ ఫ్లోర్లీడర్ అశ్విన్ కుమార్, మక్తల్ అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గోబెల్స్ ప్రచారం చేస్తున్న కేసీఆర్

## మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ పదే పదే అబద్దాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. పదేండ్లు సీఎం గా పని చేసి పచ్చి అబద్దాలు చెప్పారని నీటి పారుదల శాఖ, పౌర సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిజాలుచెప్పాలసిన బాధ్యత మంత్రులుగా మాపై ఉంది. విద్యుత్ విషయంలో 7 వేల మెగావాట్ల నుంచి 12 వేలకు పెంచామని చెప్పటం పచ్చి అబద్దం. పదేళ్లలో వాళ్లు స్టార్ట్ చేసి పూర్తి చేసింది కేవలం భద్రాద్రి పవర్ ప్లాంట్. ఆదికూడా అవుట్ డెటెడ్. కాళేశ్వరం నేను రిపేర్ చేస్తా అని కేసీఆర్ అన్నాడు. కేసీఆర్ హయాంలోనే కదా అది నాశనం అయ్యింది. కాళేశ్వరం మీద 95 వేల కోట్లు ఖర్చు చేశారు. పూర్తి చేయాలంటే 1.5 లక్షల కోట్లుఅవుతుందని అన్నారు. మేడిగడ్డ కుంగింది అక్టోబర్ 21, 2023 న. మేము అధికారంలోకి వచ్చింది డిసెంబర్ 7 న. కుంగిన 45 రోజులకు కూడా కేసీఆర్ నోరు మెదపలేదు. ప్రాజెక్టు కుంగిన తర్వాత నీళ్లు వదిలింది మీరే, కానీ నెపం మాపైనెడుతున్నారు. 104 ఎమ్మెల్యేల నుంచి 39 కు పడిపోయారు. అందులో నుంచి 25 మంది కాంగ్రెస్ లోకి వస్తున్నారు. ఎంపీ సీట్లు బిఆర్ఎస్ కు ఒక్కటీ రాదని అన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో కేసీఆర్ దారుణ మోసం చేశారు. మొత్తం ఉమ్మడి ఏపీ లో కృష్ణాలో 811 టీఎంసీ లలో ఉంటే రాష్ట్ర విభజన తర్వాత 299 టీఎంసీలకు ఒప్పుకొని తెలంగాణ కు తీరని నష్టం చేశారు. కేసీఆర్ఒప్పందం వల్ల ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలకు నష్టం జరిగింది. కేసీఆర్ హయాంలో 7031 వరి కొనుగోలు కేంద్రాలు పెడితే మేము 7200 కేంద్రాలు పెట్టాం. గతేడాది కంటే ఈ సారి 15 రోజులు ముందేకొనుగోలు సెంటర్లు ఓపెన్ చేశామని అన్నారు.

# ఏసీబీ వలలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఉప్పల్ భగాయత్ విలేజీలోని శాంతి నగర్‌లో వాణిజ్య భవనం నిర్మాణం కోసం 'నో అబ్జక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసీ)' కోసం రూ.5 లక్షల లంచం అడిగిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యాతా పవన్ కుమార్‌ను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడు గోపగాని రమణమూర్తి నుంచి తీసుకున్న రూ.4 లక్షల నగదును జప్తు చేశారు. బుద్ధ భవన్ లోని నార్త్ ట్యాంక్స్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యాతా పవన్ కుమార్.. రామంతాపూర్‌కు చెందిన బిల్డర్ గోపగాని రమణమూర్తికి ఎన్వోసీ సర్టిఫికెట్ ఇవ్వాలంటే రూ.5 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈ విషయమై గోపగాని రమణమూర్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం గోపగాని రమణమూర్తి ఇచ్చిన రూ.4 లక్షల నగదును తీసుకున్న యాతా పవన్ కుమార్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడి కుడి చేతివేళ్లకు కెమికల్ టెస్ట్ నిర్వహించగా పాజిటివ్ రిజల్ట్ రావడంతో యాతా పవన్ కుమార్ ను అరెస్ట్ చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడటంతోపాటు మోసపూరితంగా వ్యవహరించారన్న అభియోగంపై ఆయనపై కేసు నమోదు చేశారు. నాంపల్లిలోని ఎస్పీఈ, ఏసీబీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ముందు ఆయన్ను హాజరు పరిచారు.

# వ్యవసాయ ప్రదేశాలలో ప్రమాదాలు పట్ల జాగ్రత్త గా ఉండాలి

**- వరి కొయ్యలు తగలబెట్టోద్దు**
**- దున్ని మాగబెట్టు ఎరువుగా మార్చుకోవాలి**
**- లక్ష్మాపురం పంట కొనుగోలు కేంద్రం పరిశీలన**
**- రైతులకి పలు సూచనలు చేసిన మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ**



రామన్నపేట, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): వ్యవసాయ ప్రదేశాలలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులు జాగ్రత్త గా ఉండాలనీ రామన్నపేట మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ అన్నారు శుక్రవారం లక్ష్మాపురం లో ఏర్పాటు చేసిన వద్ద కొనుగోలు కేంద్రం ను పరిశీలించి రైతులకి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి కోతలు పూర్తయినవి పొలంలో మిగిలిన గడ్డి కోయలు, వరిగడ్డిని తగలపెట్టడం ద్వారా కాలుష్యం పెరిగిపోతుంది మరియు పొలాల లో ట్రాన్స్ఫార్మర్స్, మోటార్స్ ఉంటాయి కాబట్టి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది. అంతేగాక పశువులు మేకలు, గొర్రెలు వంటి జీవాలు తిరుగుతుంటాయి కావున ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఈ వరి గడ్డిని తగుల బెట్టకుండా యూరియా తో మెత్తగా మాగబెట్టి ఎరువుగా వాడుకోవాలని, పొలంలో కలియదున్నితే నేల సారం పెరుగుతుందనీ, దీర్ఘకాలంలో నేలలో సేంద్రియ కర్బనం 14-27%. పెరుగుతుందనీ, జింక్, కాపర్, ఇనుము మాంగనీస్ పోషకాల లభ్యత పెరుగుతాయని అన్నారు. అలాగే ఈ గడ్డిని అంతా ఒక గొయ్యిలాగా తీసి అందులో వేసి కొంచం పేడ, పశువుల మూత్రం, ఎండిన ఆకులు ఏవి ఉన్నవో అవి వేసి మాగబెడ్డే మంచి ఎరువు తయారవుతుంది.

వానపాములను కూడా వేస్తే వానపాముల ఎరువు తయారవుతుంది. పొలంలో మిగిలిన కొయ్యలు, గడ్డి పూర్తిగా మాగడానికి ఎకరానికి సూపర్ 1 కిలో, దొడ్డు యూరియ (వేప పిండి కలిపిన యూరియా) 5కేజీ మరియు 1కిలో పొటాష్ ను వెదజలి నీరు కట్టి ఉంచినచో బాగా మాగుతుంది. ఆ తర్వాత భూమిలో కలియదున్నాలనీ, ఇలా చేయడం వలన భూభౌతిక పరిస్థితులు మెరుగుపడి తేమ నిలుపుకొనే శక్తి పెరగడమే కాకుండా చౌడును తగ్గించి మేలు చేసే సూక్ష్మ జీవులు క్రియ శీలమవుతాయనీ అన్నారు.

# రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- ప్రక్రియను పరిశీలన చేసిన**
**- సాధారణ పరిశీలకులు రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంతు కే.జెండగే**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సాధారణ పరిశీలకులు రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంతు కే.జెండగే సమక్షంలో పిఓ, ఎపిఓ, ఒపిఓల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ శుక్రవారం నాడు జిల్లా కలెక్టరు కార్యాలయములో నిర్వహించారు. భువనగిరి జిల్లాలోని 17 మండలాలకు సంబంధించి భువనగిరి, ఆలేరు పూర్తి అసెంబ్లీ సెగ్మెంట్లు, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు పాక్షిక అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 816 పోలింగ్ కేంద్రాలకు గాను పోలింగ్ విధుల



నిర్వహణకు 3856 మంది సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించబడ్డాయి ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, మ్యాన్ పవర్ మేనేజిమెంట్ నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఇడిఎం సాయికుమార్, ఎ.ఎస్.ఓ. నరహరి, తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్స్ నిర్వహించాలి

**అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా**

**పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహణ**



ములుగు, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్ కు పోస్టల్ బ్యాలెట్ (ఏవీఎస్సీ, ఏవీపీడీ, ఏవీసీఓ, ఏవీఈఎస్) పై అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్రా మిశ్రా, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. 85 ఏళ్ల పై బడిన వయోవృద్ధులు, దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు, కొవిడ్ బాధితులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. మే 3 నుంచి 8 లోగా వారి ఓటును నమోదు చేస్తామని తెలిపారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు ఓటర్ ఫేసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఫార్మ్-13A, 13B, 13C ల్లో పోస్టల్ బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్, అటెస్టెడ్ సంతకంతో పాటు వివరాలను సరైన విధంగా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. నిబంధనల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని పేర్కొన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజూ పోస్టల్ బ్యాలెట్ వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేసి సరైన విధంగా నిర్వహించి, రిపోర్టును సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా సరిగ్గా నిర్వహించాలని తెలిపారు. అనంతరం సంక్షేమ భవనం లో ఏర్పాటు చేయనున్న ఫేసిలిటేషన్ సెంటర్ ను సందర్శించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన రైస్ మిల్ ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి



ఆత్మకూరు, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మండల కేంద్రంలో జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు పులిమామిడి రమేష్ శెట్టి వారి శ్రీ లక్ష్మీ అగ్రిటెక్ నూతన రైస్ మిల్ ను శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి లు కలిసి ప్రారంభించారు. అనంతరం రైస్ మిల్లులోని వివిధ మిషన్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించి మెషిన్లను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ నాగరాజ్ గౌడ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, మొగిలి గంగాధర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట లో పలు శుభకార్యలకి హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే

**నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం**











రామన్నపేట, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన లు శుభకార్యాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రామన్నపేట పట్టణానికి చెందిన బైరబోయిన లక్ష్మణ్ కుమార్తె వివాహానికి, మండలం లోని దుబ్బాక గ్రామానికి చెందిన ఇట్టి నర్సింహ కుమార్తె వివాహానికి, మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన అయ్యడాపు లక్ష్మారెడ్డి కుమార్తె - కుమారుడిల నూతన పట్టువస్త్రా లంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదిం చారు. అదేవిధంగా మండలంలోని బాచ్చుపల గ్రామానికి చెందిన కృష్ణ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నక్క శ్రీశైలం కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, ఎండీ జనిరొద్దిన్, ఎండీ అక్రమ్, జెల్లా వెంకటేష్, ఎండీ రేహాన్, పృథ్వీ రాజ్, మోటే రమేష్, నూతి సైదులు, సాల్వేరు ప్రవీణ్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ప్రజలకు తాగునీరు అందించాలి

**పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి. షఫీ ఉల్లా, ఐఎఫ్ఎస్**

**నర్సరీ ప్లాంటేషన్లలో మొక్కలకు నిరంతరం నీరు అందించాలి**



ములుగు, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): గ్రామాలలో ప్రజలకు ప్రణాళిక బద్ధంగా త్రాగునీరు అందించాలని, నర్సరీ ప్లాంటేషన్ లలో మొక్కలకు నిరంతరం నీరు సమృద్ధిగా అందించాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి గ్రామాలలో త్రాగునీరు సరఫరా, నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ పథకం పనితీరు పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించాలని నర్సరీ ప్లాంటేషన్ మొక్కలకు సకాలంలో నీరు అందించా లని అన్నారు. గ్రామాలలో ఉండే ప్రత్యేక అధికారులు నర్సరీల పెంపకం పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నర్సరీల నిర్వహణ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదని నర్సరీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. త్రాగునీరు సరఫరా నర్సరీ ప్లాంటేషన్ పెంపకంలో గ్రామ స్థాయిలో సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే త్వరితగతిన పరిష్కరించాలని సమస్య తీవ్రతను బట్టి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా అన్ని గ్రామాలు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని టాయిలెట్స్ కమ్యూనిటీ సోప్ పిట్స్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలోని వ్యర్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్స్ ద్వారా సేకరించి సెగ్రిగేషన్ షేడ్స్ లో జమ చేయాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయాలని ఏదైనా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించకపోతే ఆ స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లను ఆదేశించారు. మండల పరిషత్ డెవలప్మెంట్ అధికా రులు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో ప్రతి గ్రామం నుంచి రోజువారిగా 150 మంది కూలీలు పాల్గొనే విధంగా వారికి 250 రూపాయలు కూలి వచ్చే విధంగా చూడాలని, పని ప్రదేశాలలో తప్పని సరిగా షెడ్ నెట్స్, త్రాగు నీరు, మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి ఈ జి ఎస్ వెంకట నారాయణ, మండలాల ప్రత్యేక అధికారులు, యం పి డి ఓ లు , గ్రామాల ప్రత్యేక అధికారులు , డి ఆర్ డి ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకి జనరల్ అబ్జర్వర్ గా రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్

**- ఏదైనా పిర్యాదులు ఉంటే వెంటనే సంప్రదించండి**
**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే ప్రకటన**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): ఎన్నికలకు సంబంధించిన సూచనలు, ఫిర్యాదులకై జనరల్ అబ్జర్వర్ ను సంప్రదించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. 14- భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం సంబంధించి మణిపూర్ క్యాడర్ చెందిన రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్ ఐఏఎస్ (2010 బ్యాచ్) జనరల్ అబ్జర్వర్ గా నియమించబడి ఈనెల 24 తేదీన రావడం జరిగిందని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఆలేరు, భువనగిరి, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, జనగాం, ఇబ్రహింపట్నం అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఓటర్లు, ఆయా పార్టీలు, అభ్యర్థులు పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సూచనలు, ఫిర్యాదులు చేయదలచిన వారు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సెల్ ఫోన్ నెంబరు 9963469221 ద్వారా సంప్రదించవచ్చునని, యాదాద్రి భువనగిరి కలెక్టరు కార్యాలయంలోని ఫస్ట్ ఫ్లోర్ లోని స్టేట్ ఛాంబర్ లో ప్రతి రోజూ సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల మధ్య వారిని కలిసి ఫిర్యాదులు, సూచనలు అందచేయవచ్చునని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ కు లైజనింగ్ అధికారిగా జిల్లా మత్స్యశాఖ అధికారి పి.రాజారామ్ సెల్ ఫోన్ నెంబరు 9000368915 వ్యవహరిస్తారని తెలిపారు.

# ఆయిల్ ఫామ్ తోటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా ఉద్యానవన అధికారి జి. అన్నపూర్ణ**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): వేసవిలో ఆయిల్ పామ్ తోటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి జి. అన్నపూర్ణ నేడొక ప్రకటనలో రైతులను కోరారు. జిల్లాలో సుమారు 750 మంది రైతులు 3600 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తున్నారని, ఈ తోటల పట్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే చెట్లు వృద్ధి చెందుతాయని, వేసవిలో ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్నందున నీటి విషయంలో యాజమాన్య పద్ధతులు చేపట్టాలని, ఒకటి నుండి 3 సంవత్సరాల వయస్సు గల తోటలలో మూడు అడుగుల



దూరంలో జనుము, పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలని, అందువలన చెట్టుకు చల్లదనంతో పాటు ఎరువుగా కూడా ఉపయోగపడుతుందని, ప్రతి మొక్కకు ఇరువైపులా 40 లీటర్ల డిస్చార్జ్ అయ్యే మైక్రో జెట్లు అమర్చుకోవాలని, వేసవిలో చిన్నమొక్కలకు రోజూ సుమారు వంద నుండి 150 లీటర్ల నీరు అందించాలని, మూడేళ్లలోపు వయున్నన ఆయిల్పామ్ మొక్కలలోని పువ్వు



గుత్తులు ప్రతి నెలా రెండు సార్లు తొలగించాలని, రైతులకు అందించిన డైరీలలో సూచించిన విధంగా పోషకాలను తప్పనిసరిగా మొక్కలకు అందించాలని, నీరు తక్కువ అయినా గానీ ఎట్టి పరిస్థితిలో చెట్టు మరణించదని, తిరిగి నీరు అందిస్తే కొత్త ఆకులు వేసి చిగురిస్తుందని, కావున రైతులు ఈ వేసవిలో తమ తోటలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆమె అట్టి ప్రకటనలో కోరారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయి

**– ఏదైనా పిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించండి**

**– అదనపు కలెక్టర్ పి.బిన్ శాలొమ్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా, వేగంగా జరుగుతున్నాయని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ శాలోమ్ నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 323 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయని, దీనితో పాటు అదనంగా గుండాల మండలం, వంగాల గ్రామంలో ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 8483 మంది రైతుల నుండి 85,549 మెటిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 35 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతు కల్పించడం జరిగిందని, ప్రతి కేంద్రంలో 25 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, మిల్లర్ల కోసం కొనుగోలు కేంద్రాల దగ్గరలో ఉన్న ఎ.ఎం.సి. గోదాములను తెరవడం జరిగిందని, వర్షాలు ఇతర అవసరాల దృష్ట్యా వాటిని స్టాక్ పాయింట్లుగా వినియోగించడం జరుగుతుందని తెలిపారు. బీహారు ఎన్నికల దృష్ట్యా హమాలీల కొరత రాకుండా మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఇతర హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, ట్రక్ షీట్లను మిల్లుల నుండి కొనుగోలు కేంద్రాలకు వెంటనే పంపాలని హెచ్చరించడం జరిగిందని, తద్వారా ట్యాబ్ ఎంట్రీలు పెరిగాయని, రైతుల పేమెంట్లు పెరిగాయని అన్నారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ విస్తరణాధికారులకు ధాన్యం గ్రేడ్లపై అవగాహన కలిగించడం జరిగిందని, మద్దతు ధర కంటే తక్కువగా కొనుగోలు చేయవద్దని ట్రేడర్స్ కు హెచ్చరిక చేయడం జరిగందని, ఈ విషయంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో వరికోత యంత్రాల కాంట్రాక్టర్ల ఒత్తిడి వలన రైతులు పంట చేతికి రాకముందే ముందే కోసి కొనుగోలు కేంద్రాలకు తెస్తున్నారని, తద్వారా తేమ శాతం ఎక్కువగా ఉంటుందని, పూర్తిగా వరి గింజ రాదని, ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పుడు పంట కోయాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తున్నామని, రైతులు త్వరపడి ముందుగా కోయరాదని సూచించారు. ప్రతి మండలంలో ధాన్యం కొనుగోళ్ల సమస్యల పట్ల మండల స్పెషల్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లు కొనుగోలు కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతున్నదని తెలియచేస్తూ అలాగే ఎలాంటి సమస్యలు, ఫిర్యాదులు అయినా టోల్ ఫ్రీ నెంబరు 7995120554 కూడా తెలుపాలని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

# నియమ నిబంధనలు పాటించకుండా సమ్మర్ క్లాసులు

**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు**

**నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్**




హనుమకొండ, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమా నిబంధనలు పాటించకుండా సమ్మర్ క్లాసులు నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, అన్నారు శుక్రవారం రోజున రాంనగర్ లోనీ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ వివిధ కోచింగ్ ల పేరుతో సమ్మర్ క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల దగ్గర లక్షల వేల రూపాయలు ఫీజుల రూపంలో అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు. నగరంలో ఇంత జరుగుతున్న జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా సిగ్గుచేటు అన్నారు. కొన్ని విద్య సంస్థలు బహిరంగంగా నడిపిస్తున్న కూడా ప్రభుత్వం గానీ విద్యశాఖ అధికారులు గానీ ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారు అన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమా నిబంధనలు పాటించకుండా సమ్మర్ క్లాసుల పేరుతో నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే ఆ విద్య సంస్థలను గుర్తించి మూసివేయాలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నగరంలో జిల్లా కేంద్రంలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పరిమళ జిల్లా కమిటీ సభ్యులు పురుషోత్తం సాయికిరణ్ పృధ్విరాజ్ సృజన్ జగదీష్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం: ఎస్సై

**– గుత్తి కోయలకు అవగాహన కార్యక్రమం**



తాడ్వాయి: సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగ అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుత్తి కోయిల కు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓ ఎల్ ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ ల కు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాల గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్లు పై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశ చూపి ఆన్లైన్ ద్వారా డబ్బులు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్లకు స్పందించరాదని తెలిపారు. అంతేకాకుండా గుత్తి కోయలు వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు పూర్తిగా సహకరించాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా వస్తే ఆశ్రమం కలిగించవద్దని, వారెవరైనా ఆశ్రయిస్తే దగ్గరలోని పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తాడ్వాయి పోలీసులు ఆర్మీ రమేష్, పూజారి రమేష్, జాజ సాంబయ్య, తాడ్వాయి పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "పెద్దమ్మ గుడి" భూమి పూజ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పులి దేవేందర్





నెల్లికుదురు, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో ముదిరాజ్ ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఏ కార్యక్రమం చేసిన కుల ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవాలని అలాగే అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడులు నిర్మించుకోవాలని,భవిష్యత్ లో ప్రభుత్వం కూడా అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడులు అధికారికంగా నిర్మించాలని కోరారు.పెద్దమ్మ గుడులు ఐక్యమత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి అని,జాతి ఐక్యత అభివృద్ధి కోసం పాటు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమం నైనాల గ్రామ ముదిరాజ్ కుల పెద్ద మనిషి తోట ఉప్పలయ్య,మత్స శాఖ అధ్యక్షులు బత్తిని వెంకన్నల అదర్యంలో, మెపా రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ సలహా మేరకు జరిగింది.

ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్, డివిజన్ అద్యక్షులు సింగాని మహేష్,ముదిరాజ్ మహా సభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిల్ల సహదేవ్, మత్స్య శాఖ చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, మండలాధ్యక్షుడు కుక్కల ఐలయ్య, తోట సురేష్, లక్ష్మణ్ మల్లయ్య, దుస్స యాకయ్య నైనాల ముదిరాజ్ సంఘం కుల పెద్దమనిషి తోట ఉప్పలయ్య, తోట నరసయ్య తోట వెంకన్న, సొసైటీ అధ్యక్షుడు బత్తిని వెంకన్న, ఉపాధ్యక్షుడు నారబోయిన వెంకన్న, నారబోయిన మల్లయ్య, తోట యాకయ్య తోట వీరస్వామి, నారబోయిన గుట్టయ్య, తోట అనిల్ గ్రామ ముదిరాజ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కాజీపేట బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు...!?


వరంగల్, ఏప్రిల్ 26: హనుమకొండ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న కాజీపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావడం లేదు. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి, ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పనులు ఇంకా నత్త నడకన కొనసాగుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల రాకపోకలు దృష్ట్యా 1972 లో హైదరాబాద్, హనుమకొండ రోడ్డు మార్గంలో కాజీపేట రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. పెరిగిన రద్దీకి ఇప్పుడు రాకపోకలు సాగిస్తున్న బ్రిడ్జి సరిపోక ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాత బ్రిడ్జికి సమాంతరంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో 2017 సంవత్సరంలో రూ.78 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఏడు సంవత్సరాలు గడిచినా పనులు నత్తనడకన సాగుతున్నాయి.ట్రై సిటీస్‌గా పేరున్న వరంగల్ నగరంలో కాజీపేట ఒకటి. హైదరాబాద్‌కు వెళ్లాలంటే ప్రధాన రోడ్డు మార్గమైన కాజీపేట మీదుగా వెళ్లాలి. అయితే హైదరాబాద్ కు వెళ్లే రోడ్డు మార్గంలో కాజీపేట రైల్వే లైన్ ఉండడంతో 1972లో ప్రజల అవసరాలు, వాహనదారుల రాకపోకల దృష్ట్యా రైల్వే లైన్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మించడం జరిగింది. అయితే అప్పటి రద్దీకి అనుగుణంగా బ్రిడ్జి నిర్మాణం జరిగింది. సిటీ విస్తరించటం హైదరాబాద్ కు రాకపోకలు పెరగడంతో అప్పటి బ్రిడ్జి ఇరుకుగా మారడంతో, తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. చిన్న ప్రమాదం జరిగినా, భారీ వాహనాలు సాంకేతిక లోపంతో బ్రిడ్జిపై నిలిచిన గంటల తరబడి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతోంది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అంతే కాకుండా పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడం, భారీ వాహనాలు వెళ్లినప్పుడు బ్రిడ్జి ధ్వసం అవుతుండడంతో ప్రమాదాన్ని గమనించిన అప్పటి ప్రభుత్వం పాత బ్రిడ్జికి సమాంతరంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి 78 కోట్ల నిధులు మంజూరు చేసింది. 2017 సంవత్సరంలో ప్రారంభమైనా, ఇప్పటికీ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. రైల్వే లైన్ కు ఇరువైపులా 80 శాతం పనులు పూర్తయిన రైల్వే లైన్ పై చేపట్టాల్సిన పనులు నిలిచిపోయాయి. అయితే రైల్వే లైన్ పై బ్రిడ్జి పనులు పూర్తి చేయడానికి ఏళ్ల తరబడి వేచి చూస్తున్నారు వాహనదారులు. రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలంటే రైల్వే జీఎం నుంచి అనుమతులు రావడం, రైల్వే నిబంధనల ప్రకారం వారి అధికారుల సమక్షంలో పనులు చేయాల్సి ఉంటుంది. అయితే రైల్వే అధికారుల నుండి అనుమతులు రాకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రైల్వే లైన్‌పై నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపెట్టకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని విమర్శలున్నాయి. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ రెండు సార్లు ఎన్నికల్లో గెలిచి దాదాపు 10 ఏళ్లు అధికారంలో కొనసాగింది. గత ప్రభుత్వంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలైనా, దాదాపు ఏడేళ్లు పూర్తయినా పనులు పూర్తి కాదేలు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో బ్రిడ్జి పనులు ఇప్పటికైనా పూర్తి అవుతాయా..

లేక పాత లెక్కలు పరిశీలించడంతో మరింత ఆలస్యం జరిగే ఛాన్స్ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులు చొరవ చూపి రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలని వాహనదారులతో పాటు నగర ప్రజలు కోరుకుంటున్నారు.నూతన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో మొదట్నుంచీ అడ్డంకులు ఎదురవుతున్నాయి.

సమాంతర బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి ల్యాండ్ సేకరించడంతో పాటు బ్రిడ్జి నిర్మాణ పనుల టెండర్లకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం అప్పటి ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. పనులు ఎప్పటికి పూర్తవుతాయోనని స్థానికులు ఆశగా ఎదురు చూస్తున్నారు

# అనుమతులు లేకుండా చెరువు మట్టి తవ్వకాలు

**వ్యక్తిని మండల అధికారులకు పట్టించిన గ్రామ యువకులు**




చెన్నరావుపేట, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చింతకింది వంశీ కృష్ణ గత ఆరు సం. రాలుగా ప్రభుత్వ అండదండలతో అనుమతులు లేకుండా గ్రామాల్లోని పలు చెరువుల్లోని మట్టిని అక్రమంగా తవ్వుతూ మిగిలిన మట్టిని తన సొంత ఇంటిలో డంపు ( నిలువ) చేస్తూ, గ్రామస్తుల అవసరాల రీత్యా వారికి అధిక ధరలకు అమ్ముతూ కోట్లలో డబ్బులు సంపాదిస్తూ ఉన్నాడు.ఈ విషయం గ్రామ యువకుల దృష్టికి రాగానే ప్రకృతి నాశనం కాకుండా భవిష్యత్ లో ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ఉండాలని భావించి, అక్రమ మట్టిని తరలిస్తున్న వంశీ కృష్ణ కు చెందిన జేసీబీ, ట్రాక్టర్ లని అడ్డుకొని స్థానిక తహసీల్దార్, పోలీసులకి సమాచారం ఇవ్వడం జరిగింది. వెనువెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలను స్వాధీన పరచుకున్నారు. ఇతని పైన పోలీస్ వారు కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు డిమాండ్ చేయడం జరిగింది. అలాగే గతంలో తీసిన గుంతలను పరిశీలించి,తన ఇంటి దగ్గర డంప్ చేసిన మొరం, మట్టిని స్వాధీన పరచుకొని భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా అతనిపైన చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువకులు వట్టే శ్రీనివాస్, కటుకూరి రాజిరెడ్డి, దొనకొండ కరుణాకర్ రెడ్డి, వట్టే చిన్న శ్రీనివాస్ రెడ్డిలతో పాటు యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు

హైదరాబాద్, ఏప్రిల్ 26 : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే.. కానీ, హైదరాబాద్ మహానగరం పరిధిలోని పలు వార్డులలో ముఖ్యంగా పాతబస్తీ పరధిలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. ఎన్నికల కోడ్ పుణ్యమా అని బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించేవారు కూడా నిబంధనలకు విరుద్ధంగా వార్డులలోని కిరాణా షాపుల్లో శీతల పానీయాలకు తోడుగా కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపుల్లో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందని పేర్కొంటున్నారు. దీంతో యువత మద్యానికి బానిసలుగా మారి తాగిన మైకంలో గొడవలకు దీగుతున్నా రని.. బెల్టు దుకాణాల మధ్య ఉన్న ఇండ్ల యజమానులు ఆరోపిస్తున్నారు. ఇలా నగరంలోని బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న చర్యలు మాత్రం సున్నాఅని అంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి పట్టణంలోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యధేచ్చగా మద్యం సరఫరా చేస్తూ ప్రతి గల్లీల్లో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయి కారంగా బెల్ట్ షాపు యాజమాన్యానికి సహకరిస్తు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని..? నగరంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ చార్మినార్, చత్రినాక, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా ప్రాంతాల్లో దాదాపు ప్రతి కిరాణా షాపు, కూల్ డ్రింక్ షాపులు ఒక బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరలకు మార్కెట్లో దొరకాల్సిన మద్యాన్ని రూ.20నుండి రూ. 50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్న ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారు. కానీ అందరికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.అన్ని బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. బెల్ట్స్ షాపుల దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు, పోలీసులు బెల్ట్ షాపు యాజమాన్యం ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతు న్నాయి.

# అక్రమంగా మట్టి తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు: తహసీల్దార్



శంకరపట్నం: అక్రమంగా జెసిబి లతో మట్టి తరలిస్తే రెవెన్యూ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని జెసిబి యజమానులను శంకరపట్నం మండల తాసిల్దార్ జోగినపల్లి అనుపమ రావు హెచ్చరించారు. గురువారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ఎంపీడీవో శ్రీవాణి తో కలిసి గ్రామములో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జోగినపల్లి అనుపమ రావు మాట్లాడారు. కొత్తగట్టు గ్రామంలో అక్రమంగా ప్రభుత్వ భూముల నుండి గుట్టల నుండి జెసిబి యజమానులు మట్టి లారీలలో తరలించి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని కొంతమంది. గ్రామస్తులు ఫిర్యాదులు చేయగా అట్టి ఫిర్యాదుల మేరకు, గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చెయ్యగా క్షేత్రస్థాయి విచారణలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి గ్రామములోని జెసిబి యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలించినట్లు విచారణలో వెల్లడైందని, పేర్కొన్నారు జెసిబి యజమానులు సోమవారం తాసిల్దార్ కార్యాలయానికి రావలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు.

# ఉపాధిహామీ పథకం తీసుకొచ్చింది కాంగ్రెస్

### లక్ష్మీపూర్ ఉపాధిహామీ కూలీలతో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి



జగిత్యాల: గ్రామాల్లో కూలీలు, వ్యవసాయ కూలీలకు వంద రోజులు ఉపాధి కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ పథకం తీసుకువచ్చి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి తాటిపర్తి శోభారాణి అన్నారు.

గురువారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లో ఉపాధిహామీ పథకం కూలీలు పనిచేస్తున్న ప్రాంతానికి వెళ్లి శోభారాణివారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 లకే సిలిండర్ అందించిందని తెలిపారు.

,పింఛన్ రాని మహిళలకు నెలకు 2500 రూపాయలు అందించనుందని, అలాగే ఇల్లు లేనివారికి 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు.

దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగడం బీజేపీకి సరికాదన్నారు.

గత పదేళ్లు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కేసీఆర్ పాలించి ప్రజలకు చేసిందేమిలేదని, కార్పొరేట్ సంస్థలను పెంచిపోషించారని శోభారాణి విమర్శించారు. కేసీఆర్ తన కుటుంబానికి ఆస్తులు సంపాదించి పెట్టాడు కానీ పేదలకు ఒరగబెట్టింది శూన్యమని పేర్కొన్నారు.

బీజేపీ, బారాస పార్టీలకు ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని, ప్రజానాయకుడికి పట్టం కట్టలన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టాల్లో పలుపంచుకునే జీవన్ రెడ్డి ని నిజామాబాద్ ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమం, రైతు, యువత, నిరుద్యోగులు, మహిళలు, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న జీవన్ రెడ్డి ని మే13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటువేసి ఎంపీగా అవకాశం కల్పించాలని శోభారాణి కోరారు.

# కోలాహలంగా కొట్టు నామినేషన్

### ---విజయ యాత్రను తలపించిన భారీ ర్యాలీ జనం మధ్యలో నుంచి కాలినడకన ముందుకు సాగిన వైనం

తాడేపల్లిగూడెం: వేలాదిమంది వెంట రాగా జనం మధ్యలో నుంచి కాలినడకన ముందుకు సాగి నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ. ఆయన ఇంటి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు వేలాది మందితో సాగిన ఈ మహా ర్యాలీ విజయ యాత్రను తలపించింది. ఇసుక వేస్తే రాలనంతగా జనంతో రహదారులన్నీ క్రిక్కిరిసిపోయాయి. గురువారం మధ్యాహ్నం 12:30 గంటల సమయానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కే. చెన్నయ్య కు అందజేశారు. కొట్టు నామినేషన్ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, వార్డుల నుంచి ప్రజలు తండోపతండాలుగా ఉదయం 9 గంటల సమయానికే పార్టీ కార్యాలయానికి చేరుకోవడం మొదలైంది. మోటార్ సైకిళ్లు, ఆటోలు, కార్లు, వ్యాన్లు పై భారీగా జనం తరలివచ్చారు. వైఎస్ఆర్సిపి జెండాలను చేతపట్టుకుని యువకులు కేరింతలు కొట్టి డాన్సులు వేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా కొట్టు నామినేషన్ కార్యక్రమానికి ఉరకలు వేసుకుంటూ ఉవ్వెత్తున తరలి వచ్చారు. ఉదయం 10:30 గంటలు సమయం అయ్యేసరికి పార్టీ కార్యాలయం, మంత్రి నివాసం ప్రాంతమైన గీతా మందిరం రోడ్డు, పవన్ మెస్ రోడ్డు, కొండయ్య చెరువు రోడ్డు, కోదండ రామాలయం గుడి వైపు రోడ్డు ఇలా నాలుగు వైపులా రోడ్లు జనంతో నిండిపోయాయి. మనిషి నడిచి వెళ్లేందుకు కూడా వీలులేనంతగా జనం పోటెత్తారు. సరిగ్గా 11:30 గంటల సమయానికి మంత్రి కొట్టు ఇంట్లో నుంచి నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరేందుకు బయటకు వచ్చారు. ఆ సమయంలో జనం ఆయనకు పూలమాలలు వేయడానికి, పుష్పగుచ్ఛాలు అందించడానికి, మెడలో కండువాలు వేయడానికి, ఆయనతో కరచాలనానికి విపరీతంగా పోటీపడ్డారు. దాంతో ఆయనను ముందుకు తీసుకురావడానికి భద్రత సిబ్బంది చాలా శ్రమించవలసి వచ్చింది. వేలాదిమంది జనం మధ్యలో నుంచి అందరికీ నమస్కరిస్తూ కొట్టు కాలినడకన ముందుకు సాగారు. కొన్ని వేల అడుగులు ఆయన వెంట ముందుకు కదిలాయి. కనుచూపుమేరలో జనమే జనం. ఆ జనం మధ్యలో నుంచి కొట్టు ముందుకు సాగగా ఆయనకు వెనకా ముందు కూడా వేలాది మంది జనం అనుసరించడంతో మహా ర్యాలీగా ముందుకు వెళ్లారు.

ఈ దృశ్యం చేసిన ప్రతి ఒక్కరికి నామినేషన్ రోజే విజయ యాత్రను తలపించింది. ఈ కార్యక్రమంలో నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ఈలి నాని, పసల కనక సుందరరావు, కొట్టు మురళి, కొట్టు విశాల్, కొట్టు బాల రాజేష్, కొట్టు నాగేంద్ర, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుల ఇన్చార్జిలు, దేవస్థానాలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, వార్డుల ఇన్చార్జిలు, పార్టీ ప్రెసిడెంట్లు, మహిళా ప్రెసిడెంట్లు, యూత్ ప్రెసిడెంట్లు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తోపాటు వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

# జేఈఈలో దుమ్మురేపిన హైద్రాబాదీలు

హైదరాబాద్: జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలు విడుదల అయ్యాయి. తాజా ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన 22మంది విద్యార్థులకు 100శాతం ఎన్టీఏ స్కోర్ సాధించారు. జాతీయ స్థాయిలో అత్యధిక స్కోర్ సాధించిన వారిలో తెలుగు విద్యార్థులే అధికంగా ఉన్నారు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ-మెయిన్స్ సెషన్ 2లో ఇద్దరు బాలికలు సహా 56 మంది అభ్యర్థులు 100 ఎన్టీఏ స్కోరు సాధించారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది.దేశంలోని 23 ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఐదేళ్ల గరిష్ట స్థాయికి వీరి సంఖ్య చేరింది.జేఈఈ మెయిన్స్ జనవరి సెషన్‌లో 23 మంది అభ్యర్థులు 100 ఎన్టీఏ స్కోర్ సాధించగా, ఏప్రిల్ సెషన్లో 33 మంది అభ్యర్థులు దీన్ని సాధించారు.56 మంది టాపర్లలో జనరల్ కేటగిరీ నుంచి 40 మంది విద్యార్థులు, ఓబీసీ కేటగిరీ నుంచి 10 మంది, జనరల్-ఈడబ్ల్యూఎస్ కేటగిరీ నుంచి ఆరుగురు ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన ఏ అభ్యర్థి కూడా ఈ ఏడాది 100 ఎన్టీఏ స్కోరు సాధించలేకపోయారు. ఎన్టీఏ స్కోరు, వచ్చిన మార్కుల శాతం సమానంగా లేవని అధికారులు చెబుతున్నారు.ఎన్టీఏ స్కోర్‌లు మల్టీ సెషన్ పేపర్లలో నార్మలైజ్డ్ స్కోర్లు, ఒక సెషన్లో పరీక్షకు హాజరైన వారందరికి వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటాయి. వచ్చిన మార్కులను ప్రతి సెషన్ పరీక్షకు 100 నుంచి 0 వరకు స్కేల్ గా మారుస్తారు' అని ఎన్టీఏ సీనియర్ అధికారి ఒకరు వివరించారు.పరీక్ష సమయంలో అనుచిత మార్గాలను ఉపయోగించినందుకు 39 మంది అభ్యర్థులను మూడేళ్ల పాటు జేఈఈ-మెయిన్ రాయకుండా నిషేధించినట్లు అధికారులు తెలిపారు.ఇప్పటికే అమల్లో ఉన్న విధానానికి అనుగుణంగా రెండు ఎన్టీఏ స్కోర్లలో ఉత్తమమైన వాటిని పరిగణనలోకి తీసుకొని అభ్యర్థుల ర్యాంకులను విడుదల చేస్తారు. టాప్ స్కోర్ జాబితాలో 15 మంది అభ్యర్థులతో తెలంగాణ వరుసగా మూడో ఏడాది అగ్రస్థానంలో కొనసాగుతోంది.100 శాతం మార్కులతో ఏడుగురు అభ్యర్థులతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లు రెండో స్థానంలో నిలిచాయి. ఆరుగురు అభ్యర్థులతో ఢిల్లీ మూడో స్థానంలో నిలిచింది.మొత్తం 14.1 లక్షల మంది మెయిన్స్ పరీక్షలకు హాజరు అయ్యారు. అభ్యర్థుల్లో దాదాపు 96 శాతం మంది జేఈఈ అడ్వాన్స్ డ్ కు అర్హత సాధించారు. మెయిన్స్ ర్యాంకులతో కేంద్ర నిధులతో నడిచే సాంకేతిక సంస్థల్లో ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్ కోర్సుల్లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలను కల్పిస్తారు. దేశ వ్యాప్తంగా నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లో 24 వేల సీట్లు ఉన్నాయి.జేఈఈ పరీక్షను 13 భాషల్లో నిర్వహించారు. అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో దేశంలోని 319 నగరాల్లో 571 కేంద్రాల్లో నిర్వహించారు. భారతదేశం వెలుపల 22 నగరాల్లో పరీక్షలు నిర్వహించారు. కేప్ టౌన్, దోహా, దుబాయ్, మనామా, ఓస్లో, సింగపూర్, కౌలాలంపూర్, లాగోస్ / అబుజా, జకార్తా, వియన్నా, మాస్కో మరియు వాషింగ్టన్ డిసిల్లో కూడా జేఈఈ పరీక్షలు నిర్వహించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇతర కేంద్ర నిధులతో పనిచేసే సాంకేతిక కళాశాలలతో సహా వివిధ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాల కోసం (మెయిన్) నిర్వహించబడుతుంది. అంతేకాకుండా, ఇది ఇది ఏఇఇ (అడ్వాన్స్‌డ్) కోసం బేస్ ఎలిజిబిలిటీ బార్‌గా కూడా పనిచేస్తుంది, దీని కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమవుతుంది. (మెయిన్) స్కోర్ ఆధారంగా (అడ్వాన్స్‌డ్) పరీక్ష కోసం కట్-ఆఫ్‌ను సాధించిన అభ్యర్థులు మాత్రమే జేఈఈ అడ్వాన్స్ పరీక్ష హాజరు కాగలరు.

అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీకి సంబంధించి జేఈఈ (అడ్వాన్స్‌డ్) అర్హత స్కోరు గతేడాది 90.7 స్కోరు కాగా, ఈ ఏడాది 93.23కి పెరిగింది. అదేవిధంగా, ఇతర వెనుకబడిన తరగతులు-నాన్-క్రీమీ లేయర్ కోసం గతేడాది కట్-ఆఫ్ 73.6 కాగా, ఈ సంవత్సరం 79.6 స్కోరుకు పెరిగింది. ఆర్థికంగా బలహీనమైన విభాగం విద్యార్థులకు ఇది 75.6 నుండి 81.3కి పెరిగింది. షెడ్యూల్ కులాల అభ్యర్థులకు జేఈఈ (అడ్వాన్స్‌డ్) అర్హత స్కోరు 51.9 నుండి 60 వరకు పెరిగింది. అలాగే, షెడ్యూల్డ్ తెగ అభ్యర్థులకు ఇది 37.23 నుండి 46.69కి పెరిగింది. 2022లో, అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీకి అడ్వాన్స్‌డ్) కట్ ఆఫ్ 88.4, ౹ాఃఅకి 67, ఇచిూకి 63.1; ఎస్సీ అభ్యర్థులకు ఇది 43; మరియు ౹ాు అభ్యర్థులకు ఇది 26.7గా ఉంది.

# పెన్షన్ రూ. 4 వేలు చేస్తానని ఓట్లేయించుకున్నారు

### ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదు
### దేశంలో పేద ప్రజలను వంచించిన పార్టీ కాంగ్రెస్

సిద్దిపేట ఏప్రిల్ 26: రూ.2 వేలుగా ఉన్న పెన్షన్‌ను ఓట్ల కోసం రూ.4 వేలు చేస్తానని చెప్పి? ఓట్లేయించుకున్న తర్వాత హామీ నెరవేర్చకుండా? ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి చేసింది నయవంచన' అని మెదక్ లోక్ సభ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ? ఈరోజు గాంధీ భవన్‌లో 'నయవంచన' అంటూ బోర్డు పెట్టుకొని రేవంత్ రెడ్డి బిజెపిపై విమర్శలు గుప్పించాడని? కానీ నయవంచన పదానికి పర్యాయపదమే 'కాంగ్రెస్' అన్నారు. ప్రజలను మోసం చేసిన మీది నయవంచన కాదా? అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలోని మెజార్టీ ప్రజలను వంచించింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. భారత్‌లో ఇద్దరు ప్రధానులు? ఇద్దరు, రెండు జెండాలు ఉంటాయని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ అన్నారు. 'నేను సిద్దిపేట గడ్డమీది నుంచి రేవంత్ రెడ్డిని అడుగుతున్నా? డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని చెప్పావు? కానీ అయిందా? ఇప్పటి వరకు కాలేదు. దీనినే నయవంచన అంటారు. రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణం చేసి నాలుగు నెలలు అయినా రుణమాఫీ చేయలేదు చూడు.. దీనిని నయవంచన అంటారు రేవంత్ రెడ్డిగారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. వేల పెన్షన్ ఇస్తానని ఇప్పటికీ ఇవ్వలేదని? దీనినే నయవంచన అంటారన్నారు. ఈ దేశంలో పేద ప్రజలను వంచించిన పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. పేదింటి ఆడబిడ్డకు రూ. 2500 ఇస్తామని చెప్పారు? ఈరోజు వరకు దానిని ఇవ్వలేదని, ఇదే నయవంచన అని ఎద్దేవా చేశారు. బిజెపి మాత్రం ప్రజలను ఎప్పుడూ మోసం చేయలేదన్నారు. కాంగ్రెస్ మాట్లాడితే హామీ అంటారని? కానీ మోడీ మాత్రం గ్యారెంటీ అంటారని పేర్కొన్నారు.ఇటీవల రేవంత్ రెడ్డి మెదక్ వచ్చినప్పుడు ఏదిపడితే అదే మాట్లాడారని మండిపడ్డారు. తనకు ఇక్కడ గడీలు ఉన్నాయని రేవంత్ రెడ్డి విమర్శించారని? కానీ మా అమ్మానాన్న ఉండే గడీలను రేవంత్ రెడ్డి పేరిట రాసిచ్చేందుకు సిద్ధమని తాను అప్పుడే చెప్పానన్నారు. రైతువేదిక, వైకంఠధామం? ఇలా అన్నింటికి డబ్బులు ఇచ్చింది మోడీయే అన్నారు. మోసం, నయవంచనకు పర్యాయపదం కాంగ్రెస్ అన్నారు. మెదక్‌లో తన గెలుపును ఆపేందుకు రేవంత్ రెడ్డి, హరీశ్ రావులు ఒక్కటై విమానాల్లో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రలను తిప్పికొట్టాలని ప్రజలను కోరారు. మెదక్ జిల్లాకు మోదీ ఏం చేశారో చెప్పేందుకు తాను సిద్ధమన్నారు. అంతేకాదు మోడీ ఇచ్చిన నిధులకు సంబంధించి తాను పుస్తకాన్ని టైప్ చేయించి సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ చేశానన్నారు.

# మూగజీవాలకు నీరు ఎలా..?

కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో ఎండలు దంచికొడుతున్నాయి. పొద్దు పొద్దున్నే నిప్పులు కక్కుతూ ఉదయిస్తున్న సూర్యుడు.. మధ్యాహ్నం వరకు మాడు పగిలిపోయేలా మండుతున్నాడు. ఉదయం 10 దాటితే బయటకి రావాలంటే జంకుతున్నారు జనం. జనజీవనమే ఎండల ధాటికి తట్టుకోలేక పోతుంటే,నోరు లేని మూగ జీవాల పరిస్థితి దారుణంగా మారింది.హైదరాబాద్ మహానగరంలోని లోయర్ మానేరు డ్యామ్ సమీపంలో ఉన్న జింకల పార్క్‌లో వన్య ప్రాణులు ఎండలతో అల్లాడుతున్నాయి. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో డీర్ పార్క్‌లో ఉన్న జంతువులు, పక్షులు, ఇతర జీవాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. పార్క్ లో కృష్ణ జింకలు, చుక్కల దుప్పి, నీల్ గాయి లాంటి జంతువులతో పాటు నెమళ్ళు, అడవి కోళ్లు, రామ చిలుకలు, ఆఫ్రికన్ చిలుకలు, క్లోనింగ్ రాట్స్, కుందేళ్లు, యూరోపియన్ పిగ్స్ లాంటి వందలాది జంతుజాలం ఉంది. పక్షులతో పాటుగా జంతువులు, కోసం ప్రత్యేకంగా షెడ్లు నిర్మించారు. జింకల కోసం ఓపెన్ ప్లేస్ లో చెట్ల నీడ ఉండేలా ఏర్పాట్లు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పళ్ళు కూరగాయలతో పాటుగా ప్రత్యేకమైన అహారాన్ని అందిస్తున్నారు. వన్యప్రాణులు నివసించే షెడ్ లలో క్రింద ఇసుక పోసి చుట్టూ గోనె సంచులు ఏర్పాటు చేశారు. ఎండ వేడి తగలకుండా నీటితో తడుపుతూ రోజుకి మూడు సార్లు చల్లబరుస్తు ఉపశమనం కలిగిసు న్నారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ విదేశాల నుంచి తెచ్చిన కొన్ని ప్రాణులు ఇక్కడి ఉష్ణోగ్రతలను తట్టుకోలేక పోతున్నాయి. ఏప్రిల్ నెలలోనే ఈ పరిస్థితి ఉంటే మరో 40 రోజుల పాటు మరింత ఎక్కువ ఎండలు కాసే అవకాశాల ఉన్నాయి.. అరుదైన జీవులను రక్షించడం అధికారుల కు కత్తి మీద సాముగా మారిందని చెప్పవచ్చు

# ఆగని అక్రమ ఇసుక దందా..

- ఇండ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక
- ఎక్కడో ఐదు వేల రూపాయలకు ట్రాక్టర్ అమ్మే అక్రమదారులకే మంజీరా నది సొంతం
- పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నా.. ఆగని ఇసుక దందా
- పోలీస్ స్టేషన్ నిండా ఇసుక వాహనాలు




మద్నూర్: అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇండ్లు నిర్మించుకునే వారికి ఉచిత ఇసుక అనుమతులు ఇస్తామన్నది ఎక్కడో కానీ రూ.5000 రూపాయలకు ఇసుక ట్రాక్టర్ అమ్మే అక్రమదారులకే మంజీరా నది సొంతంగా కనిపిస్తోంది. అక్రమ ఇసుక రవాణాపై పోలీస్ శాఖ గట్టి నిఘా పెడుతూ, అప్పుడప్పుడు ట్రాక్టర్లను పట్టుకోవడం, సీజ్ చేసి కేసులు నమోదు చేసినా, అక్రమ ఇసుక దందా ఆగడం లేదు. అందుకు నిదర్శనం మూడు ట్రాక్టర్లను, ఒక బులోరాను పోలీసులు పట్టుకున్న వాహనాలే. మంజీరా నది అక్రమ ఇసుక దారులకు అడ్డగా మారింది. సొంత పట్టలాగే రాత్రి వేళల్లో ఇసుకను తరలించి వేలాది రూపాయలకు అమ్ముకుంటూ, లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. మద్నూర్ పోలీస్ స్టేషన్ లో అక్రమంగా ఇసుక తరలించే, పట్టుబడ్డ వాహనాలతో నిండిపోయింది. ఎన్నిసార్లు పట్టుబడ్డా, ఇసుక దందా ఆగడం లేదు. రెండు మూడు రోజులు తర్వాత మళ్లీ ఇసుక రవాణా చేపట్టడం ఆనవాయితీగా కనిపిస్తోంది.

ఎందుకంటే అక్రమ ఇసుక దందా నివారించడంలో ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. మంజీరా నది ఇసుక ప్రతిరోజు మహారాష్ట్రకు తరలివిస్తున్నారని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఇండ్లు కట్టుకునే వారికి ఒక్క ఇసుక ట్రాక్టర్ రూ.5000 చొప్పున అమ్ముతున్నారు. ఇంత పిరమా అంటే మేము అందరికీ మామూలు ఇవ్వవలసిందే, లేదంటే ఇసుక రావడం కష్టం కాబట్టి దొంగ చాటుగా తీసుకురావలసి వస్తుందని, అక్రమ ఇసుకదారులు ఇసుక అవసరం ఉన్న వ్యక్తులకు, అధికారులకు ఇచ్చే మామూళ్ల గురించి చెప్పడం, అధిక ధరలతో అమ్మడం, ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక చట్టం అమలు అయిందా లేదా అనేది ప్రజలకు తెలియని పరిస్థితి. ఉచిత ఇసుక తరలింపు గురించి రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులతో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్రమ ఇసుక రవాణాపై గట్టిగా నిఘా పెట్టవలసిన అవసరం ఉంది. ఇండ్ల నిర్మాణదారులకు ఇసుక లభించడం కష్టంగా మారింది.రూ. 5000 అయినా రూ.6000 అయినా ఇసుక కొనుక్కొని ఇండ్లు కట్టుకుంటున్నారు. ఇసుక రవాణా ఎలా జరుగుతుందో కానీ తెల్లవారక మునిపే ఇండ్ల ముందర ఇసుక దిబ్బలు కనిపిస్తున్నాయి. అంటే అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం నిఘా ఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. మూడు టాక్టర్లు పట్టుకున్నా.. మళ్లీ ఇసుక అక్రమ రవాణా ఆగుతుంది అనడానికి నమ్మకం లేదు. ఎందుకంటే ఇసుక అక్రమంగా తరలించే వ్యక్తులు అధికారులతో కుమ్మక్కు కావడం ప్రజల్లో వినబడే చర్చలు. ఏది ఏమైనా ప్రభుత్వం ఇండ్ల నిర్మాణదారులకు ఉచిత ఇసుక తీసుకువెళ్లడానికి అనుమతులు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని ఇండ్ల నిర్మాణదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు

హైదరాబాద్: రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేసింది. అయితే, సైబర్ నేరాలకు సంబంధించి విచారణలో దేశానికే మార్గదర్శకంగా ఉన్న తెలంగాణ పోలీస్ శాఖ మరో ముందడుగు వేసింది. నేరాలు జరుగుతున్న తీరును అధ్యయనం చేసి.. తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి ఆర్బీఐకు తాజాగా కొన్ని సూచనలు చేసింది. ఫిర్యాదు చేసినప్పటికీ సరైన వ్యవస్థ లేకపోవడం వల్ల కొల్లగొట్టిన డబ్బు బాధితునికి రావడం లేదని గుర్తించారు. ఈ క్రమంలో అనవసర జాప్యం నివారిస్తే ఫలితం ఉంటుందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఆర్బీఐకి సూచించారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే లావాదేవీ నిలిపేసేందుకు బ్యాంకులు అవసరమైతే ఓ కేంద్రీకృత వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. తద్వారా ఏ బ్రాంచి ద్వారా డబ్బు పోయింది, ఏ బ్రాంచిలో జమైంది వంటి వివరాలన్నీ క్షణాల్లోనే తెలిసిపోతాయని వారు పేర్కొన్నారు. కాగా, సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్, దీనికి అనుబంధంగా 1930 నెంబర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అక్కడి సిబ్బంది బాధితుడి నుంచి వివరాలన్నీ సేకరించి వాటిని సంబంధిత బ్యాంకుకు అందజేస్తారు. బాధితుడి ఖాతా నుంచి ఏ ఖాతాలో డబ్బు జమైందో బ్యాంకు గుర్తించి సదరు లావాదేవీని వెంటనే నిలిపేయాల్సి ఉంటుంది. అయితే, బ్యాంకుల మధ్య సమన్వయం లేకపోవడం, అవగాహన లోపం వల్ల త్వరగా స్పందించడం లేదు. ఈ అంశాలపైనే రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో.. ఆర్బీఐకు కీలక సూచనలు చేసింది. సైబర్ భద్రతా ప్రమాణాలపై తాము చేసిన సూచనలను అమలు చేసేందుకు ఆర్బీఐ అంగీకరించిందని అధికారులు తెలిపారు

# పేకాట స్థావరంపై దాడి

- ఏడుగురు పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు
- రూ.2,51,130 నగదు, 7 మొబైల్స్, 4 బైక్‌లను, ఫోర్ వీలర్ స్వాధీనం

రామగుండం: రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జ్యోతి నగర్ లోని ఒక లాడ్జ్ లో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ సిబ్బందితో కలిసి లాడ్జిపై దాడి చేశారు. గోదావరిఖని పవర్ హౌస్ కాలనీకి చెందిన దాసరి మల్లేష్, అడ్డగుంటపల్లికి చెందిన పెట్టం జంపయ్య, మల్కాపూర్ కు చెందిన కంచరపు వెంకట్ రావు, జీఎం కాలనీకి చెందిన సాయి వెంకటేష్, గాంధీ నగర్ కు చెందిన పూస వెంకన్న, పవర్ హౌస్ కాలనీకి చెందిన తవటం రమేష్, హనుమాన్ నగర్ కు చెందిన భీమేల్లి శ్రీనివాస్ లను అదుపులోకి తీసుకుని,

వారి వద్ద నుండి రూ.2,51,130 నగదు, 7 మొబైల్స్, 4 బైక్‌లను, ఫోర్ వీలర్ స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనాలు, పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.

# విద్యుత్ కోతలున్నాయి..రైతు బంధు లేదు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

కూకట్పల్లి: కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యాలయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థితో కలిసి ఆరుగురు ఎమ్మెల్యేల మీడియా సమావేశం నిర్వహించారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రుణ మాఫీ చేయకపోవటం పై ప్రశ్నిస్తే., బెదిరించేలా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజలను మభ్య పెడుతున్నాడు. కేసీఆర్ హయంలో విద్యుత్ కోతలు అనేవి లేవు. నేడు కాంగ్రెస్ హయంలో విద్యుత్ కోతలు, రైతు బంధు సైతం సరిగ్గా అందటం లేదు. రేపు రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలి.

ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ఎల్బీ నగర్ లో మెట్రో ట్రైన్ ఎక్కి కూకట్పల్లి వరకు ప్రయాణం చేశాము. గత పది సంవత్సరాల్లో కేసీఆర్ కేటీఆర్ లు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అన్ని రంగాలలో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా ప్రయాణ సౌలభ్యం కోసం మెట్రో రైలును తీసుకొని వచ్చారు. చెరువులో ఉండే చేపలు మాయం అయ్యాయి.. చెరువులు ఎండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు వచ్చింది. 4వేల రూపాయల పింఛను అని ఆశ చూపెట్టి ఉన్న 2 వేలు కూడా పోగొట్టారు. కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి ప్రజలకు తాగు నీటి సమస్య మొదలయ్యింది. చ ముఖ్యమంత్రికి, మంత్రులకు అడ్మినిస్ట్రేషన్ రావటం లేదు. పాలన చేయకుండా తిట్లతో కాలం వెళ్ళబుచ్చుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అయ్యింది. కరోనా సమయంలో సైతం ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొలేదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ అభ్యర్థులను ఇంపోర్ట్ చేసుకున్నారు. రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడు. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి కేసీఆర్ కు మల్కాజ్ గిరి సీటును బహుమతిగా ఇస్తామని అన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ 14 సంవత్సరాలు కొట్లాడి తెలంగాణ తీసుకొని వచ్చి 10 సంవత్సరాల పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాల ఉన్నతికి కృషి చేశారు.

రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓడిపోయాక ... మల్కాజ్ గిరి ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి యంపి గా గెలిచి, మోసం చేసి ఏ ఒక్క రోజు కూడా పార్లమెంటులో మాట్లాడింది లేదు.

యంపి అయ్యాక పీసీసీ అధ్యక్షుడై అబద్ధాలు చెప్పి గెలిచి ముఖ్యమంత్రి అయ్యాడు.

కేసీఆర్ పట్నం మహేందర్ రెడ్డి ఇంట్లో అందరికీ ఉద్యోగాలు కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మూడు నెలలో ఇప్పుడు యంపి ఉద్యోగం కోసం మహేందర్ రెడ్డి పార్టీ మారారు. బిజెపి అభ్యర్థి చెల్లని రూపాయి. సొంత నియోకవర్గంలో గెలవలేని వ్యక్తి ఇక్కడ యంపి గా పోటీ చేస్తున్నారు.

మల్కాజ్ గిరి పార్లమెంట్ లో మా యంపి కనపడటం లేదని గతంలో పోలీస్ స్టేషన్లలో ప్రజలు ఫిర్యాదు చేశారు. రానున్న ఎన్నికల్లో స్థానిక వ్యక్తినైనా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ తన తండ్రి, సోదరి మరణాల తరువాత తనకు ఎన్నికల్లో పోటీ చేయటానికి కేసీఆర్ అవకాశం కల్పించారు. చ కేసీఆర్ హయంలో అభివృద్ధి ఎంతో జరిగింది. తన తండ్రి సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. తన తండ్రిని, సోదరిని ఏ విధంగా ఆదరించారో, తనని సైతం ఆదరించి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ..

# యాదాద్రి ప్లాంట్ కు లైన్ క్లియర్...

నల్గోండ, ఏప్రిల్ 26: యాదాద్రి పవర్ ప్లాంట్‌కి లైన్ క్లియర్ అయ్యింది. యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి, కేంద్ర అటవీ పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. గత కొంత కాలం నుండి సిద్ధంగా ఉండి అనుమతులకోసం జెన్కో ఎదురు చూస్తోంది. అ?యితే కేంద్ర అటవీ ప ర్యావరణ శాఖ అనుమతి ఇవ్వడంతో ఇక విద్యుత్ ఉత్పత్తికి జెన్కో సన్నాహాలు చేస్తోంది. అయితే మొదటి విడతగా 800 మెగా వాట్లను ఉత్పత్తి చేసే రెండు యూనిట్లతో 1600 మెగా వాట్ల విద్యుత్ ను జెన్కో ఉత్పత్తి చేయనుంది. ఆ తర్వాత రెండవ విడతలో 800 మెగా వాట్ల మూడు యూనిట్లతో 2400 మెగా వాట్ల ఉత్పత్తి, మొత్తం గా 4000 మెగా వాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటయింది.. గత కొంత కాలం నుండి సిద్ధంగా ఉండి అనుమతులకోసం జెన్‌కో ఎదురు చూస్తోంది.

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నల్లగొండ జిల్లా దామరచర్లలోని వీర్లపాలెంలో నిర్మించారు. 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి దీని సామర్థ్యం. రూ.30 వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ పవర్ ప్లాంటు దక్షిణ భారతదేశంలోని రెండో అతిపెద్ద విద్యుత్ కేంద్రం.2015, జూన్ 8న అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దీనికి భూమి పూజ చేశారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించనున్న ఈ ప్లాంట్‌కు జూన్ 26, 2017లో కేంద్ర పర్యావణ శాఖ అనుమతి ఇచ్చింది. దీంతో రూ. 29వేల కోట్ల రూపాయతో జెన్‌కో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. ప్రయివేటు ఎజెన్సీలకు ఈ పనులు కట్టబెట్టకుండా ఆనాడు కెసిఆర్ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థ బిహెచ్ఇఎల్‌కు ఆ నిర్మాణ పనుల బాధ్యతలను అప్పగించింది. నిర్మాణ పనులు పూర్తవుతుండగా ఈ ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి చేపడితే నల్లమల అభయారణ్యంలో ఉన్న ప్రాణులకు ముప్పు ఏర్పడుతుందని దీని అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ముంబయికి చెందిన కన్జర్వేటీవ్ యాక్షన్ ట్రస్ట్, విశాఖపట్నంకు చెందిన సమత అనే స్వచ్ఛంధ సంస్థ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసింది. దీంతో ఆ ఎన్జీటీ యాదాద్రి అనుమతులపై స్టే విధించిందివన్య ప్రాణులకు ఏర్పడే ముప్పుపై అధ్యయనం చేసి టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్జీటీ ఆదేశించింది. అయితే కేంద్ర ప్రభుత్వం టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ జారీ చేయకుండా జాప్యం చేసింది. దీంతో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగింది.

అనుకున్న గడువులో ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తి కాలేదు. కేంద్ర పర్యావరణ శాఖ జాప్యం చేస్తోంది.. టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ తో సంబంధం లేకుండా విద్యుత్ ఉత్పత్తికి అనుమతి ఇవ్వాలని జెన్‌కో గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్ వేసింది. జెన్‌కో పిటిషన్ స్వీకరించిన గ్రీన్ ట్రిబ్యునల్ తాజాగా పర్యావరణ అనుమతికి అవసరమైన టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌పై నివేదిక పంపాలని ఆదేశించింది. యాదాద్రికి ఎంత దూరంలో అంటే ఏరియల్ డిస్టెన్స్ ఎంత ఉందో తెలియజేయాలని జెన్కోను పర్యావరణ శాఖ ఆదేశించింది.

ఆ ఆదేశాల మేరకు రాష్ట్ర అటవీ శాఖ సైతం సర్వే జరిపి అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ యాదాద్రి ప్లాంట్ కు 14.3 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు తెల్చి చెప్పింది. ఈ నివేదిక అనుసరించి కేంద్ర అటవీ పర్యావరణ శాఖ సానుకూలతను వ్యక్తం చేస్తూనే గతంలో పర్యావరణ అనుమతులకోసం ప్రజాభిప్రాయ సేకరణ చేశారని, అది కాకుండా మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేసి పంపాలని సూచించింది. విద్యుత్ శాఖకు ముఖ్య కార్యదర్శిగా సయ్యద్ ముర్తజా ఆలీ రిజ్వీ బాధ్యతలు చేపట్టడంతో యాదాద్రి అనుమతి వ్యవహారం వేగంగా సాగింది. యాదాద్రి ప్లాంట్ వద్దే ఉంటూ రిజ్వీ తనదైన శైలిలో పనులు వేగంగా సాగేలా వ్యవహారం నడిపారు. కేంద్రం సూచించిన ప్రకారం మరో విడత ప్రజాభిప్రాయ సేకరణ చేసి పంపండతో తాజాగా కేంద్ర అటవీ పర్యావరణ శాఖ యాదాద్రి పవర్ ప్లాంట్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యాదాద్రి ప్రాంట్ పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేస్తే మరో నాలుగు వేల మెగావాట్ల అదనపు విద్యుత్పత్తి అందుబాటులోకి రానుంది. దీంతో ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్ కొనే పరిస్థితి ఉండదు.

# కాజీపేట బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు...!?

వరంగల్, ఏప్రిల్ 26: హనుమకొండ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న కాజీపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావడం లేదు. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి, ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పనులు ఇంకా నత్త నడకన కొనసాగుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల రాకపోకలు దృష్ట్యా 1972 లో హైదరాబాద్, హనుమకొండ రోడ్డు మార్గంలో కాజీపేట రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. పెరిగిన రద్దీకి ఇప్పుడు రాకపోకలు సాగిస్తున్న బ్రిడ్జి సరిపోక ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాత బ్రిడ్జికి సమాంతరంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో 2017 సంవత్సరంలో రూ.78 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఏడు సంవత్సరాలు గడిచినా పనులు నత్తనడకన సాగుతున్నాయి.ట్రై సిటీస్‌గా పేరున్న వరంగల్ నగరంలో కాజీపేట ఒకటి. హైదరాబాద్‌కు వెళ్లాలంటే ప్రధాన రోడ్డు మార్గమైన కాజీపేట మీదుగా వెళ్లాలి. అయితే హైదరాబాద్ కు వెళ్లే రోడ్డు మార్గంలో కాజీపేట రైల్వే లైన్ ఉండడంతో 1972లో ప్రజల అవసరాలు, వాహనదారుల రాకపోకల దృష్ట్యా రైల్వే లైన్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మించడం జరిగింది. అయితే అప్పటి రద్దీకి అనుగుణంగా బ్రిడ్జి నిర్మాణం జరిగింది. సిటీ విస్తరించటం హైదరాబాద్ కు రాకపోకలు పెరగడంతో అప్పటి బ్రిడ్జి ఇరుకుగా మారడంతో, తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. చిన్న ప్రమాదం జరిగినా, భారీ వాహనాలు సాంకేతిక లోపంతో బ్రిడ్జిపై నిలిచిన గంటల తరబడి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతోంది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అంతే కాకుండా పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడం, భారీ వాహనాలు వెళ్లినప్పుడు బ్రిడ్జి ధ్వసం అవుతుండడంతో ప్రమాదాన్ని గమనించిన అప్పటి ప్రభుత్వం పాత బ్రిడ్జికి సమాంతరంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి 78 కోట్ల నిధులు మంజూరు చేసింది.


2017 సంవత్సరంలో ప్రారంభమైనా, ఇప్పటికీ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. రైల్వే లైన్ కు ఇరువైపులా 80 శాతం పనులు పూర్తయిన రైల్వే లైన్ పై చేపట్టాల్సిన పనులు నిలిచిపోయాయి. అయితే రైల్వే లైన్ పై బ్రిడ్జి పనులు పూర్తి చేయడానికి ఏళ్ల తరబడి వేచి చూస్తున్నారు వాహనదారులు. రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలంటే రైల్వే జీఎం నుంచి అనుమతులు రావడం, రైల్వే నిబంధనల ప్రకారం వారి అధికారుల సమక్షంలో పనులు చేయాల్సి ఉంటుంది. అయితే రైల్వే అధికారుల నుండి అనుమతులు రాకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రైల్వే లైన్‌పై నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపెట్టకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని విమర్శలున్నాయి. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ రెండు సార్లు ఎన్నికల్లో గెలిచి దాదాపు 10 ఏళ్లు అధికారంలో కొనాసగింది. గత ప్రభుత్వంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలైనా, దాదాపు ఏడేళ్లు పూర్తయినా పనులు పూర్తి కాదేలు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో బ్రిడ్జి పనులు ఇప్పటికైనా పూర్తి అవుతాయా..

లేక పాత లెక్కలు పరిశీలించడంతో మరింత ఆలస్యం జరిగే ఛాన్స్ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులు చొరవ చూపి రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలని వాహనదారులతో పాటు నగర ప్రజలు కోరుకుంటున్నారు.నూతన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో మొదట్నుంచీ అడ్డంకులు ఎదురవుతున్నాయి.

సమాంతర బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి ల్యాండ్ సేకరించడంతో పాటు బ్రిడ్జి నిర్మాణ పనుల టెండర్లకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం అప్పటి ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. పనులు ఎప్పటికి పూర్తవుతాయోనని స్థానికులు ఆశగా ఎదురు చూస్తున్నారు

# విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు

హైదరాబాద్, ఏప్రిల్ 26 : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే.. కానీ, హైదరాబాద్ మహానగరం పరిధిలోని పలు వార్డులలో ముఖ్యంగా పాతబస్తీ పరధిలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. ఎన్నికల కోడ్ పుణ్యమా అని బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించేవారు కూడా నిబంధనలకు విరుద్ధంగా వార్డులలోని కిరాణా షాపుల్లో శీతల పానీయాలకు తోడుగా కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపుల్లో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందని పేర్కొంటున్నారు. దీంతో యువత మద్యానికి బానిసలుగా మారి తాగిన మైకంలో గొడవలకు దీగుతున్నా రని.. బెల్టు దుకాణాల మధ్య ఉన్న ఇండ్ల యజమానులు ఆరోపిస్తున్నారు. ఇలా నగరంలోని బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న చర్యలు మాత్రం సున్నాఅని అంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి పట్టణంలోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యథేచ్ఛగా మద్యం సరఫరా చేస్తూ ప్రతి గల్లీల్లో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ



లోపాయి కారంగా బెల్ట్ షాపు యాజమాన్యానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని..? నగరంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ చార్మినార్, చత్రినాక, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా ప్రాంతాల్లో దాదాపు ప్రతి కిరాణా షాపు, కూల్ డ్రింక్ షాపులు ఒక బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరలకు మార్కెట్లో దొరకాల్సిన మద్యాన్ని రూ.20నుండి రూ. 50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్న ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారు. కానీ అందరికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటు న్నారు. ఎక్సైజ్ శాఖ పరిధిలో నగరంలోని అన్ని బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. బెల్ట్ షాపుల దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు, పోలీసులు బెల్ట్ షాపు యాజమాన్యం ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు ఇళ్ల మధ్యలోనే బెల్ట్ దందా కొనసాగడంతో మహిళలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోక పోవడంతో అధికారుల అండదండలతో కొనసాగుతున్నా యనేది ప్రధానంగా వినిపిస్తున్నమాట. దీనితో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అనేది అర్థం కావడం లేదని సామాన్యులు సైతం వాపోతు న్నారు. అదే అదునుగా భావించిన రాజకీయ నాయ కులు మద్యం మత్తులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లకు గాలం వేస్తున్నా రనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సజావుగా జరగాలం టే బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

# తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు

హైదరాబాద్, ఏప్రిల్ 26: తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో పది మంది మృతి చెందారు. సూర్యపేట జిల్లా, వరంగల్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న కారు సూర్యపేట జిల్లా కోదాడ సమీపంలో ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కోదాడ సమీపంలో దుర్గాపురం స్టేజి వద్ద ఈ దుర్ఘటన జరిగింది. విజయవాడ వెళ్తున్న కారు ఆగి ఉన్న లారీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నందునే ప్రమాదం జరిగినట్టు ప్రాథమికంగా పోలీసులు తేల్చారు. మరో ప్రమాదం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో జరిగింది. ఆకేరు వాగు వంతెన వద్ద రాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు ఇంటర్ విద్యార్థులు మృతి చెందారు. నలుగురు కలిసి ఓ బైక్‌పై వెళ్తున్న టైంలో ప్రమాదం జరిగింది. నలుగురు విద్యార్థులు ఒకే బైక్‌పై ఇల్లందు నుంచి వర్ధన్నపేట వెళ్తుండగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ బస్సు ఎన్నికల ప్రచారం ముగించుకొని ఖాళీగా వెళ్తున్న టైంలో ప్రమాదం జరిగింది. బస్సు ఢీ కొట్టిన దుర్ఘటనలో ముగ్గురు విద్యార్థులు స్పాట్‌లోనే చనిపోగా... మరో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించామన్న ఆనందంలో పార్టీ చేసుకునేందకు వెళ్తున్న టైంలో ఘోరం జరిగిపోయింది. ఈ ప్రమాదంతో ఆయా ఫ్యామిలీల్లో తీవ్ర విషాదం నెలకొంది. వీళ్లంతా తల్లిదండ్రులకు ఒకే ఒక్క బిడ్డలు. ముగ్గురు ఇల్లందు గ్రామానికి చెందిన వారు కాగా... మరొకరు వర్ధన్నపేటకు చెందిన వారు. రెండు వాహనాలు ఎదురెదురుగా వేగంగా దూసుకురావడంతోనే పెను ప్రమాదం జరిగిందని... అక్కడ ఉన్న మలుపు కూడా ప్రమాదానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు పోలీసులు. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి సజీవ దహనం అయ్యాడు. పటాన్ చెరు సమీపంలో ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టింది. స్పాట్‌లోనే ఆ కారు దగ్ధమైపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి చూడగా... అందులో ఉన్న వ్యక్తి సజీవ దహనమైనట్టు గుర్తించారు.

# ఎన్నికలలో సూపర్ స్టార్ ను లాగొద్దు

హైదరాబాద్ : ఎన్నికల ప్రసంగంలో పవన్ కల్యాణ్ ..సూపర్ స్టార్ కృష్ణను విమర్శించారని తెలిసిన షాక్ కు గురయ్యారని నటుడు నరేష్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. కృష్ణ గారి మనసు బంగారమన్నారు. పార్లమెంటు సభ్యుడిగా నైతిక విలువలకు పెద్దపీట వేశారని.. సినీ రంగానికి, రాజకీయ రంగానికి ఆయన అందించిన సేవలు గొప్పవన్నారు. కృష్ణ తన రాజకీయ ప్రసంగాల్లో ఎప్పుడూ వ్యక్తిగతంగా ఎవర్నీ కించపర్చలేదన్నారు. భవిష్యత్ లో అలాంటి మాటలు ఇక పవన్ అనవద్దని పవన్ను కోరారు. ఓ నటుడిగా, రాజకీయ నాయకుడిగా పవన్ కల్యాణ్ అంటే తనకెంతో గౌరవం ఉందని నరేష్ తెలిపారు. పవన్ లో తాను ఏపీ భవిష్యత్ ను చూస్తున్నాను అని నరేశ్ మరో ట్వీట్ లో వెల్లడించారు. ఏపీకి పునర్ వైభవం కల్పించేందుకు ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించాలని బీజేపీ మాజీ యువజన అధ్యక్షుడిగా, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శిగా కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటున్న పవన్ కల్యాణ్.. తనపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యక్తిగత దూషణల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా గతంలో రాజకీయ నేతలు ఎంత హుందాగా ఉండేవారో చెప్పుకొచ్చారు. అలాంటి హుందా రాజకీయాల్లో కృష్ణ – ఎన్టీఆర్ మధ్య జరిగిన రాజకీయాల్ని ప్రస్తావించారు. అప్పట్లో ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా సూపర్ స్టార్ కృష్ణ కాంగ్రెస్ లో ఉండేవారని, ఎన్టీఆర్ ను కృష్ణ విమర్శించినా... ఎన్టీఆర్ ఎప్పుడూ కృష్ణను పల్లెత్తు మాట అనలేదని అన్నారు. అయితే ఇలా ప్రసంగించి నాలుగు రోజులు దాటిపోయిన తర్వాత నరేష్ స్పందించారు. నరేష్ తల్లి విజయనిర్మల, కృష్ణ భార్య భర్తలు. నరేష్ తో తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగరిరావు చాలా సార్లు ప్రకటించారు. ఇప్పుడు ఈ అంశంలో పవన్ కల్యాణ్ .. సూపర్ స్టార్ కృష్ణను ఏమీ విమర్శించకపోయినా అప్పటి రాజకీయాల గురించి మాత్రమే ప్రస్తావించినా.. ఏదో వివాదం ఉందన్నట్లుగా ట్వీట్ చేయడం దుమారం రేగుతోంది. నరేష్ అటెన్షన్ కోసం ప్రసంగించిన ఐదు రోజుల తర్వాత స్పందించారు. అంతే కాదు ఓ వైసీపీ సానుభూతిపరుడి వీడియోను షేర్ చేశారు.

# ఇంటర్ ఫలితాలు.. ఏడుగురు విద్యార్థుల ఆత్మహత్య

హైదరాబాద్: తెలంగాణ లో ఇంటర్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాము పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని ఆరుగురు విద్యార్థులు మనస్తాపంతో ఆత్మహత్య చేసకోవడం కలకలం రేపింది. మరో విద్యార్థిని ఫెయిలవుతాననే భయంతో ఫలితాలకు ముందే బలవన్మరణానికి పాల్పడింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూర్‌కు చెందిన సాయితేజ గౌడ్ (17), హైదరాబాద్ అత్తాపూర్‌కు చెందిన హరిణి, ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన వాగదాని వైశాలి, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన చిప్పా భార్గవి, మంచిర్యాల జిల్లా దొరగారిపల్లెకు చెందిన గట్టిక తేజస్విని, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్.. వీళ్లందరూ కూడా ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇక సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పతూరు గ్రామానికి చెందిన శ్రీజ అనే ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని.. ఫెయిలవుతాననే భయంతో మంగళవారం రాత్రి పురుగుల మందు తాగింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది.

కానీ పరీక్ష ఫలితాలు చూస్తే ఆమె పాసైంది. ఇంటర్ ఫలితాల వల్ల రాష్ట్రంలో ఇలా ఏడుగురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడంటతో వాళ్ల కుటుంబాల్లో తీరని శోకం మిగిల్చారు.

# సుహాస్‌కు సూపర్‌క్రేజ్.. పుష్ప 2 డైరెక్టర్ సపోర్ట్



టాలీవుడ్ యువ హీరో సుహాస్ క్రేజ్ రోజురోజుకీ పెరిగిపోతుంది. ఎంతలా అంటే టాప్ బ్యానర్లు, టాప్ డైరెక్టర్లు సైతం ముందుకొచ్చి ప్రమోట్ చేసేంతగా. సుహాస్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ప్రసన్నవదనం . అర్జున్ వైకే డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ మే 3న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇవాళ దసపల్లా కన్వెన్షన్ సెంటర్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు.
ఈవెంట్‌కు పుష్ప ది రైజ్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్టార్ డైరెక్టర్ సుకుమార్ ముఖ్యఅతిథిగా రాబోతున్నారు. ఈ వార్తతో సుహాస్ క్రేజ్ చాలా పెరిగిపోయిందని సంబరపడిపోతున్నారు మూవీ లవర్స్.
కాగా సలార్ ఫ్రాంఛైజీని తెరకెక్కిస్తున్న హెూంబలే ఫిలిమ్స్ బ్యానర్ సుహాస్ సినిమా పంపిణీ హక్కులు కొనుగోలు చేసిందని ఇప్పటికే ఓ న్యూస్ హాట్ టాపిక్‌గా మారింది. కర్ణాటక ప్రాంత పంపిణీ హక్కులను హెూంబలే ఫిలిమ్స్ సొంతం చేసుకుంది.
తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని Mythri Movie Distributors LLP పంపిణీ చేస్తోంది. మొత్తానికి టాప్ బ్యానర్లు సైతం ముందుకొచ్చి సినిమాలు కొనే స్థాయికి వచ్చాడంటే సుహాస్ ఫీవర్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్, నందు, వివా హర్ష, నితిన్ ప్రసన్న, సాయి శ్వేత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మణికంఠ, ప్రసాద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. విజయ్ బల్గానిన్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

# 14 ఏండ్ల తర్వాత బిజుమీనన్ కోలీవుడ్ ఎంట్రీ.. శివకార్తికేయన్ టీం క్రేజీ న్యూస్



కోలీవుడ్ యాక్టర్ శివకార్తికేయన్ నటిస్తున్న సినిమాలకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ తెరపైకి వస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ హీరో బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే %ాఖ21, ాఖ22, ాఖ%23 చిత్రాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో పాపులర్ మలయాళ నటుడు, అయ్యప్పనుమ్ కోషియుమ్ ఫేం బిజూమీనన్ కీలక పాత్రలో నటిస్తున్నాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.
తాజాగా దీనిపై అధికారిక అప్‌డేట్ బయటకు వచ్చింది. ఏఆర్ మురుగదాస్ డైరెక్షన్‌లో రాబోతున్న ప్రాజెక్ట్‌లో నటిస్తున్నట్టు చెప్పాడు బిజుమీనన్. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్ అని.. దీని కోసం తాను ఏడాదిపాటు డేట్స్ ఇచ్చానని చెప్పుకొచ్చాడు. 2010లో తమిళ చిత్రంలో నటించగా.. మళ్లీ ఇన్నాళ్లకు కోలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో సినిమాపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రంలో కన్నడ భామ రుక్మిణి వసంత ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.
ఇదిలా ఉంటే ఏఆర్ మురుగదాస్ %ాఖ%23 షూటింగ్ స్పాట్‌లో యాక్షన్ చెబుతూ.. మురుగదాస్ మానిటర్‌లో సీన్ చెక్ చేసుకుంటున్న స్టిల్ ఒకటి ఇప్పటికే నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు విద్యుత్ జమ్వాల్ కూడా మరో ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై ఏదైనా అధికారిక అప్‌డేట్ వస్తుందేమో చూడాలి మరి.
శివకార్తికేయన్ సిబి చక్రవర్తి డైరెక్షన్‌లో %ాఖ%24 కూడా చేసేందుకు రెడీ అవుతుండగా.. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉ ఒడబోతుందట. శివకార్తికేయన్ నటిస్తున్న ఎస్‌కే 21లో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ విలన్‌గా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. %ాఖ%22గా వస్తోన్న అయలాన్ 2 నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.

# ఆ టైంలో నేనంత ఫిట్‌గా లేను.. సూపర్ 30పై మృణాళ్ ఠాకూర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



లవ్‌సోనియా సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది మరాఠీ భామ మృణాళ్ ఠాకూర్ . హృతిక్ రోషన్ సూపర్ 30 లో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో మెరిసింది.
ఓ చిట్ చాట్‌లో ఈ సినిమా గురించి పలు విషయాలు షేర్ చేసుకుంది మృణాళ్ ఠాకూర్. సూపర్ 30 ట్రైలర్ విడుదలైనప్పుడు నేను స్టాక్‌హెూంలో ఉన్నా. యునైటెడ్ నేషన్స్‌లో స్క్రీనింగ్‌కు వెళ్లా. ఇలాంటి అందమైన కథలో భాగమైనందుకు నాకు చాలా సంతోషంగా అనిపించింది. ఇది సాంకేతికంగా నా బాలీవుడ్ డెబ్యూ మూవీ. లవ్ సోనియాను చాలా మంది నా హిందీ డెబ్యూ సినిమాగా భావించలేదు. ఇక సూపర్ 30 విడుదలయ్యాక అందులో సుప్రియా సింగ్ పాత్రకు కేవలం ఐదు సీన్లు మాత్రమే ఉన్నా.. చాలా మెస్మరైజింగ్‌గా సాగుతుంది. అదే నాకు అవకాశాలు తెచ్చిపెట్టిందని చెప్పాలి. పాత్ర ఎంత ఎక్కువ సమయం ఉందన్నది ముఖ్యం కాదు.. ఎంత ప్రభావాన్ని చూపిస్తుందనేది ముఖ్యమని చెప్పింది మృణాళ్ ఠాకూర్.
హృతిక్ రోషన్ తో పనిచేయడం గురించి మృణాళ్ మాట్లాడుతూ.. ఆయన చాలా కష్టపడేతత్వం గల వ్యక్తి అని చెప్పింది. కెరీర్‌లో తొలి సినిమానే హృతిక్‌తో నటించే అవకాశం వచ్చింది. ఆయన నుంచి ఏం నేర్చుకున్నారని అడిగితే.. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడం అవసరమని తెలుసుకున్నా. ఎందుకంటే ఆ టైంలో నేనంత ఫిట్‌గా లేను. ప్రేక్షకులకు ఒకే విధమైన సినిమాలు ఇస్తే కుదరదు. ప్రయోగాలు చేయాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. నాకు బాగా గుర్తుంది.. నేనొకసారి వ్యానిటీ వ్యాన్‌లో హృతిక్ రోషన్‌ను కలిశా.. ఆయన యూట్యూబ్‌లో చూస్తూ ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటుంటారని తెలుసుకున్నానంటూ చెప్పుకొచ్చింది.

# క్రేజీ టాక్.. బిగ్‌బీ మనవడితో స్టార్ హీరో మేనకోడలు రొమాన్స్..!




ఇండస్ట్రీలో వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వసాధారణంగా జరిగేదే. ఈ విషయంలో టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్‌తోపాటు ఇతర సినీ పరిశ్రమలు కూడా వస్తాయి.
అయితే స్టార్ సెలబ్రిటీల నటవారసులుగా ఎంట్రీ ఇచ్చి సక్సెస్ అయిన వారు కొందరైతే.. సక్సెస్ కోసం ప్రయత్నించే వారు, సక్సెస్‌లో వెళు ్తన్న వారు మరికొందరు. తాజాగా ఈ జాబితాలోకి స్టార్ సెలబ్రిటీ మేనకోడలు సిమర్ భటారియా ఎంట్రీ ఇస్తోంది.
ఇంతకీ ఆ స్టార్ సెలబ్రిటీ ఎవరనే కదా మీ డౌటు. బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ . లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నందా నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్ %ఒష్ట్రవ ాతీఎష్ట్రఅవం%తో ఇప్పటికే డిజిటల్ ఎంట్రీ ఇచ్చాడని తెలిసిందే. %×ఎిఎిఅం% టైటిల్‌తో రాబోతున్న అగస్త్య నందా కొత్త సినిమాలో అక్షయ్ కుమార్ మేనకోడలు సిమర్ భటారియా రొమాన్స్ చేసేందుకు రెడీ అవుతుందని బీటౌన్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్తనున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కించనున్నట్టు సమాచారం.
అక్షయ్ కుమార్ ఫ్యామిలీ నుంచి యాక్టర్‌గా తన అదృష్టం పరీక్షించుకునేందుకు రెడీ అయిన సిమర్ భటారియాకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు అభిమానులు, మూవీ లవర్స్. మరి తొలి సినిమాతో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టేయబోతుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# పెళ్లి గౌనును రీమోడలింగ్ చేయించుకున్న సమంత.. ఎందుకంటే..?



స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ బ్యూటీల్లో టాప్‌లో ఉంటుందీ చెన్నై సుందరి. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె చేసిన ఓ పనికి ఇప్పుడు అంతా ఆశ్చర్యపోతున్నారు. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశమవుతోంది.
సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌను గా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో ఆ బ్లాక్ గౌనును ధరించి స్టేజ్‌పై మెరిసింది.
ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.

# నన్ను బహిరంగంగా అవమానించారు: విద్యాబాలన్



'ఫిల్మ్ ఇండస్ట్రీలో బ్యాగ్రౌండ్ లేనివాళ్లకు ఎంత మర్యాద ఇస్తారో, ఎంత చులకనగా చూస్తారో నాకు బాగా తెలుసు. ఎందుకంటే నేను అనుభవించాను కాబట్టి.' అంటూ ఓ ఇంటర్వ్యూలో గత స్మృతులను గుర్తుచేసుకున్నది అందాలభామ విద్యాబాలన్.
'అది 2008. ఫిల్మ్‌ఫేర్ అవార్డుల వేడుక జరుగుతున్నది. అప్పట్లో నేను పెద్దగా మాట్లాడలేకపోయేదాన్ని. పెద్దగా చొచ్చుకుపోయే తత్వం కూడా నాది కాదు. సైలెంట్‌గా వేడుక చూస్తున్నాను. ఉన్నట్టుండి అవార్డు తీసుకోమని నన్ను స్టేజ్‌పైకి ఆహ్వానించారు. 'హేయ్ బేబీ' సినిమాలోని నా కాస్ట్యూమ్‌కి వచ్చిన అవార్డు అది. దాన్ని 'నా-రియల్' అవార్డు అంటారు. అస్సలు ప్రజాదరణ పొందని వారికి ఇచ్చే అవార్డు అది. అందరూ నవ్వుతూ నన్నే చూస్తున్నారు. ఆ సినిమాకు కాస్ట్యూమ్ డిజైనర్‌ని నేను కాదని, అవి ఆయన డిజైన్ చేసిన కాస్ట్యూమ్సనీ.. వాటితో నాకేంటి సంబంధం అని నేను చెబుతున్నా వినలేదు. చివరకు నా దర్శకుడు, కాస్ట్యూమ్ డిజైనర్‌లతో కలిసి ఈ అవార్డు తీసుకుంటాను.. అని అడిగినా ఒప్పుకోలేదు. బలవంతంగా స్టేజ్‌పై తీసుకెళ్లారు. షారుఖ్, సైఫ్ అలీఖాన్‌లు ఇద్దరూ కలిసి ఆ అవార్డు నాకందించారు. నిజం చెబుతున్నాను. ఆ రాత్రి నేను నిద్రపోలేదు. ఏడుస్తూనే ఉన్నాను. ఇలా బహిరంగంగా నన్ను అవమానించే సాహసం చేశారంటే కారణం, పరిశ్రమలో నా వెనుక ఎవ్వరూ లేకపోవడమే.' అంటూ ఆవేదన వ్యక్తపరిచారు విద్యాబాలన్.

# నటిగా నేను బాగా ఇబ్బందిపడ్డ సీన్ అదే: మృణాళ్‌ఠాకూర్



నటిగా లొకేషన్‌లో ఇబ్బందిపడ్డ సందర్భం ఏమైనా ఉందా? అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు మృణాళ్‌ఠాకూర్ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చింది.మృణాల్ అభిమాన నటుడు షాహిద్ కపూర్. ఆయనతో కలిసి నటించిన 'జెర్సీ' చిత్రం నాటి ఆన్ లోకేషన్ ఎక్స్‌పీరియన్స్‌ని మీడియా ముందు నెమరువేసుకుంది మృణాళ్. 'నాకు షాహిద్ అంటే పిచ్చి. అలాంటి నాకు వరంగా వచ్చింది 'జర్సీ' ఆఫర్. సంబరపడిపోతూ సైన్ చేశాను. నాకు షాహిద్ నవ్వు అంటే చాలా ఇష్టం. లొకేషన్లో ఆయన నవ్వుతుంటే అలాగే చూస్తూవుండేదాన్ని. ఆయన నావైపు చూసి, ఏంటలా చూస్తున్నావ్? అనడిగారు. 'సినిమాల్లోనే కాదు, రియల్‌గా కూడా మీ నవ్వు చాలా బావుంది' అని చెప్పేశాను. ఆయన నవ్వుకున్నారు. షాహిద్‌తో నటించిన రోజుల్ని జీవితంలో మరిచిపోలేను. అదే లొకేషన్‌లో నేను ఇబ్బంది పడ్డ సందర్భం కూడా ఒకటుంది. కథ రీత్యా నేను షాహిద్‌ని చెంపదెబ్బ కొట్టాలి. తనేమో నా అభిమాన నటుడు. ఆయన్ని కొట్టడం అంటే అంతకంటే శిక్ష వేరొకటి ఉండదు. కానీ కథలో కీలకమైన సీన్.. తప్పదు. అందుకే.. నిదానంగా కొడతాను.. మీరు ఎడిట్ చేసుకోండి అని దర్శకుడు గౌతమ్ తిన్ననూరికి చెప్పాను. ఆయన ఒప్పులేదు.గట్టిగా కొట్టాల్సిందే అన్నారు. షాహిద్ కూడా కొట్టమని బలవంతపెట్టాడు. పైగా 'నీ ఎక్స్ బాయ్‌ఫ్రెండ్‌ను గుర్తుచేసుకో.. గట్టిగా కొట్టెయ్..' అంటూ మోటివేట్ చేశాడు. ఆ ఒక్క సీన్ చేయడానికి మూడు గంటలు పట్టింది. షాట్ బాగా రావడానికి రెండుమూడు సార్లు కొట్టాల్సొచ్చింది. నా జీవితంలో నటిగా నేను బాగా ఇబ్బందిపడ్డ సీన్ అదే' అంటూ చెప్పుకొచ్చింది

# పుష్ప యాక్టర్ అరుదైన మైల్‌స్టోన్.. ఆవేశం మరో క్రేజీ రికార్డ్



కొంతకాలంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మాలీవుడ్ సినిమాలు టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాయని తెలిసిందే. తాజాగా పాపులర్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ నటించిన తాజా చిత్రం ఆవేశం (%ూజవంష్తుఎ%) మరోసారి వార్తల్లో నిలిచింది.
యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ విడుదలైన తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు గ్రాస్ సాధించిన మాలీవుడ్ మూవీగా నిలిచింది. మరోవైపు కేరళ బాక్సాఫీస్ వద్ద రూ.50 కోట్ల గ్రాస్ సాధించి అరుదైన మైల్‌స్టోన్‌కు చేరుకుని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. పులిమురుగన్, బాహుబలి 2, లూసిఫర్, కేజీఎఫ్ 2, జైలర్, ఆర్‌డీఎక్స్, లియో, ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, ది గోట్‌లైఫ్ సినిమాల తర్వాత ఈ మైల్‌స్టోన్ చేరుకున్న 12వ సినిమాగా ఆవేశం రికార్డుల్లోకెక్కింది. మొత్తానికి ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్ అవుతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. 2024 మొదటి త్రైమాసికంలో మాలీవుడ్ నుంచి ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, %ఒష్ట్రవ +శీఫ్ ాఅటవ% సినిమాలు 100 కోట్ల క్లబ్‌లో ఎంట్రీ ఇచ్చాయని తెలిసిందే. తాజాగా ఆవేశం కూడా ఈ జాబితాలో చేరిపోయింది. ఈ చిత్రాన్ని నజ్రియా నజీమ్ నిర్మించడం విశేషం. ఫహద్ ఫాసిల్ ప్రస్తుతం తెలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్‌లో నటిస్తున్నాడు. పుష్ప ది రైజ్‌లో ఒకటి తగ్గింది.. అంటూ తనదైన మ్యానరిజంతో అలరించాడు ఫహద్ ఫాసిల్. మరోవైపు తమిళంలో మారీసన్, వెట్టయియాన్ చిత్రాల్లో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి.

# ముంబయిలో కుబేర హంగామా

కెరీర్ ప్రారంభంలో ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్ సినిమాలతో దర్శకుడిగా హ్యాట్రిక్ కొట్టారు శేఖర్ కమ్ముల. మళ్లీ ఇన్నాళ్లకు ఆయనకు హ్యాట్రిక్ అవకాశం వచ్చింది.ఫిదా, లవ్‌స్టోరీ చిత్రాల వరుస విజయాలతో మంచి జోష్ మీదున్న ఆయన.. త్వరలో 'కుబేర'తో రాబోతున్నారు. ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున ప్రత్యేకపాత్ర పోషిస్తున్నారు. బ్యాంకాక్ షెడ్యూల్‌లో లీకైన ధనుష్, నాగార్జున లుక్‌లకు సినిమాపై అంచనాలు పెంచాయి. ఈసారి శేఖర్ కమ్ముల హ్యాట్రిక్ కొట్టడం పక్కా అంటున్నారు. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయిక. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబయ్‌లో జరుగుతున్నది. 12రోజుల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో ధనుష్, రష్మిక, ఇతరులతో కూడిన కీలకమైన టాకీపార్ట్‌ను, కొన్ని యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించనున్నట్టు మేకర్స్ తెలిపారు. విజువల్‌గా వండర్ అనిపించేలా సినిమా ఉంటుందని వారు నమ్మకం వ్యక్తం చేశారు. సున్నితమైన భావోద్వేగాలతో కూడిన కథల్ని తెరకెక్కించే శేఖర్ కమ్ముల.. ఈ సారి ప్రేక్షకులు ఆశ్చర్యపోయే కొత్త కంటెంట్‌తో రానున్నారనీ, పూర్తి కమర్షియల్ హంగులతో రూపొందుతోన్న ఈ సినిమా ఓ కొత్త అనుభూతిని పంచుతుందని మేకర్స్ తెలిపారు.

# పాటల్లేకుండా విజయ్ దేవరకొండ సినిమా

కమర్షియల్ సినిమాల్లో పాటలు తప్పనిసరి. గతంతో పోల్చితే నేటి సినిమాల్లో పాటల సంఖ్యను తగ్గించారు. పూర్తిగా పాటలు లేకుండా సినిమాలు తీయడం చాలా అరుదు.
అలాంటి అరుదైన ప్రయత్నమే చేయనున్నారు అగ్రహీరో విజయ్ దేవరకొండ. అసలు పాటలే లేకుండా సినిమా చేయనున్నారాయన.
వివరాల్లోకి వెళితే.. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో తీస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ గూఢచారి పాత్రలో కనిపించనున్నారని తెలిసింది. అయితే ఈ సినిమాలో కథానుగుణంగా పాటల అవసరం లేదట. కేవలం బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మాత్రమే ఉంటుందట.
అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్. ఆయన ట్యూన్స్‌కు సంగీతప్రియుల్లో మంచి ఫాలోయింగ్ ఉంది. అలాంటి మ్యూజిషియన్ పాటలు లేకుండా సినిమా చేయడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.
కథ తాలూకు ఎమోషన్‌ను డిస్టర్బ్ చేయకూడదనే ఉద్దేశ్యంతో పాటలు వొద్దనుకున్నారని అంటున్నారు. అక్కడక్కడా బిట్‌సాంగ్స్ వినిపిస్తాయని, ప్రత్యేకంగా పాటలు మాత్రం ఉండవని చెబుతున్నారు. శుక్రవారం నుంచి ఈ సినిమా తాజా షెడ్యూల్ విశాఖపట్నంలో మొదలుకానుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**